

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 31 | ది. 29-3-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు: హోంమంత్రి



**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. జగ్గయ్యపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు. తాము అధికారంలో కి వచ్చిన తర్వాత కొన్ని రోజుల కిందటే 1000 సీసీ కెమెరాలు, 28 డ్రోన్లు ఏర్పాటు చేశామన్నారు..

# ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది

- ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'.
- సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు.
- అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు





**చెన్నై, మార్చి 28 (వార్తాప్రభ) :** ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-(AIRSS) 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు.

**ప్రపంచం చూపు ఇక భారత్ వైపే..** 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్..** '1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ..** భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటిది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

**ఎనర్జీ రంగంలో ఏపీ ముందు..** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

# అత్యంత శక్తిమంతుల జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా
- వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం
- గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం



**ఢిల్లీ,మార్చి 28 (వార్తాప్రభ) :** తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైన వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

**విధానపరమైన నిర్ణయాలతో...** రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే లిద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా-2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

## పుష్కరాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు



**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే తగిన ముందుస్తు ఏర్పాట్ల పర్యవేక్షణకు ఇద్దరు ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్ ను ప్రత్యేక అధికారిగా, వి.విజయరామ రాజును అదనపు ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల కార్యాచరణ ప్రణాళికలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రెజెంటేషన్ ఇచ్చిన తర్వాత సీఎం ఈ ప్రకటన చేశారు. కాకినాడ ఉప్పాడ సముద్ర కోత నివారణ పనులకు కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సీఎం సూచించారు.

## సిఎస్ తో భేటీ అయిన నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం



**విజయవాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి మరియు ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి & ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ హెచ్ పి సి తో జెవి ద్వారా 6,000 ఎండబ్ల్యూ సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులుమరియు ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు మరియు ఆరాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి ?నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి మరియు వ్యయ-సమర్థవంతమైన ఇంధన పరివర్తనన సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)?కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. ఈ సమావేశంలో సిఎండి ఎపి ఇపిడిసిఎల్ ఐ పృధ్వీతేజ్,సిఎండి ఎస్పిడిసిఎల్ కె.సంతోషరావు,సిఎండి సిపిడిసిఎల్ ఎకెవి భాస్కర్ లతో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్ను భరద్వాజ్,శిరీష్ సుశ్రుత్ హెల్వాత్క, దీపక్ బవారీ,రోన్ని ఖన్నా,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## గృహనిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి - మంత్రి పార్థ సారధి



**విజయవాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు. పార్థసారథి గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులకు విజ్ఞప్తి చేసేరు. గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన 2025 వ సంవత్సరం డైరీ ని శుక్రవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్థ సారధి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చిలోగా పూర్తి చేయాల్సి ఉన్నందున లబ్ధిదారులలో అవగాహన కల్పించి నిర్మాణల పూర్తికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఉద్యోగులు కూడా ప్రభుత్వ ప్రాధాన్యతలను సకాలంలో అమలు చేయడానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేసేరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజబాబు,ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఓ.భాస్కరరావు,ప్రధాన కార్యదర్శి దాశరధిశర్మ,గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ పద్మనాభం,సూపరేండెంట్ ఇంజనీర్లు జయరామాచారి,కృష్ణయ్య,జేఏసీ నాయుకులు మల్లిఖార్జున రావు,వివిధ జిల్లాలకు చెందిన యూనియన్ నాయుకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.


మహారాజశ్రీ 11డవ అదనపు జిల్లా కోర్టులో కృష్ణాజిల్లా, గుడివాడ

I.D.OP NO :113/2023

Between:
Allam Anusha @ manikonda Anusha
---------Pettioner
And
Allam Bala Sleeva Reddy S/o LurthuMarreddy, Christian, Aged 41 years, Realestate Business, R/o D.No:1-25/2 Patibantla, Pedakurapadu Mandal, Narsaraopeta, JCJC Palnadu District Cell.No. 9949213143
---------Rescpondanont

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పై రెస్పాండెంటుకు పేపరు ప్రకటన ద్వారా నోటీసును సర్వుచేయించుటకు పై పిటీషనను ది॥ 28/04/2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం గం॥ 10.30 పై కోర్టులో రెస్పాండెంటు స్వయంగా గాని వారి అడ్వకేటు గారి ద్వారా కాని హజరు కావలెను. అట్లు హజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ పై రెస్పాండెంటు పరోక్షమందు వారికి వ్యతిరేఖంగా తీర్మనించబడునని యిందుమూలంగా తెలియజేయ్యటమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

K.V.RAMA KRISHNA REDDY LLB.,
ADVOCATE
GUDIVADA.
Cell : 9490881180

గుడివాడ
24-03-2025


## వల్లభనేని వంశీకి వరుసగా రెండో షాక్

- సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేత



**విజయవాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఈరోజు వరుసగా రెండో షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు కొట్టివేసింది. న్వెస్టిగేషన్ ఆఫీసర్, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ కు కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని కోర్టు వ్యాఖ్యానించింది. మరోవైపు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీకి సీఐడీ కోర్టు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది.

## రాష్ట్రానికి రూ.259 కోట్లు అదనపు కేంద్ర నిధులు కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ జాతీయ ఆరోగ్య మిషన్ (National Health Mission), ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తో శుక్రవారం సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమెకు ఈ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.

## లేపాక్షి ఉద్యోగులకు గుడ్ న్యూస్ - రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత



**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత గుడ్ న్యూస్ తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్ ల ద్వారా హ్యాండీ క్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు ఇస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లను అయిదేళ్ల నుంచి నిలిపేసింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్ లున్నాయి. ఆయా షోరూమ్ ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

**రూ.32.42 లక్షల మేర ఇన్సింటీవ్ లు..** లేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సింటీవ్ లు అందజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సింటీవ్ లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటీవ్ మంజూరు చేశామన్నారు. లేపాక్షి షో రూమ్ ల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15 వేలు చొప్పున, రోజువారీ వేతనం తీసుకునే ఉద్యోగులకు రూ.4 వేల చొప్పున ఇన్సెంటీవ్ లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. లేపాక్షి ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేసి, హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాలు మరింత పెంచడానికి ఇన్సెంటీవ్ లు దోహదపడతాయని మంత్రి సవిత వెల్లడించారు.

# నామినీ పోస్టుల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని మంత్రికి బిక్కిన వినతి



**కాకినాడ, మార్చి 28 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీ నేతలకు అవకాశం ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణకు కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సూచించారు. కాకినాడ పర్యటనకు వచ్చిన మంత్రి నారాయణను బిక్కిన శుక్రవారం బస చేస్తున్న గదిలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణతో బిక్కిన కూటమి ప్రభుత్వంలో భాగంగా దేవాలయాలు, మార్కెట్ కమిటీలు, ఇతర కార్పొరేషన్ పదవుల్లో బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు చోటు కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బిక్కిన తెలిపారు.

## చిలుకూరివారిగూడెం వైభవంగా కుంకుమార్చన పూజ





**మైలవరం,మార్చి 28 (వార్తాప్రభ) :** మండలంలోని చిలుకూరివారి గూడెం శివారు పంట పొలాల్లో వందేళ్లకు పైబడిన చరిత్ర కలిగిన శ్రీ కోనమ్మ అమ్మవారికి శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురోహితులు బూరుగుల నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. చిలుకూరు వారిగూడెం, కొత్తగూడెం, పుల్లూరు, దాసులపాలెం, వెల్వడం, చంద్రగూడెం, గణపవరం తదితర గ్రామాలకు చెందిన సుహాసినిలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.వందేళ్ళ చరిత్ర కలిగిన కోనమ్మ అమ్మవారిని భక్తుల పాలిట కల్పవల్లి అని పరిసర గ్రామాల ప్రజలు నమ్ముతుంటారు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు




**నందిగామ,మార్చి 28 (వార్తాప్రభ) :** సి.పి.యస్ ఉద్యోగులకు, 2300 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ బకాయిలను, వారి వ్యక్తిగత ఖాతాలలో, సంపూర్ణంగా, జమ చేయటం పట్ల, డెమొక్రాటిక్ పి.ఆర్.టి. యు, ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షుడు మర్రి. ప్రభాకర్ హర్షం వెలిబుచ్చారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం, సి.పి.యస్ ఉద్యోగుల బకాయిలను, జీరో నెలలకు తీసుకురావటం ఆనందించదగ్గ విషయమని అన్నారు.మ్యాచింగ్ గ్రాంట్ విడుదలకు సహకరించిన, ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. అదే విధంగా సి.పి.యస్ ఉద్యోగులు, ఆదాయపన్ను చెల్లించిన, కరువుభత్యం బకాయిలు 2021నుండి, గ్రీన్ ఛానల్ లోనే ఉన్నాయని, వాటిని కూడా, త్వరలోనే, చెల్లించాలని, విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పెదగమళ్ళ నాగరాజు మాట్లాడుతూ 2022 నుండి పెండింగ్ లో, ఉన్న సంపాదిత సెలవుల, నగదును, ఖాతాలలో, జమ చేయాలని, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, సేవాదళ్ కన్వీనర్ అచ్చన. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ స్మృతి లో...

**వెన్న మీగడలతో అపురూపంగా పెంచుకున్న కన్నతల్లి లాంటి దేవత ఎక్కడ దొరుకుతుంది. అందుకే అమ్మ ఉన్న వాళుఅందరూ అష్టైశ్వర్యాలు కలిగినంత భాగ్యవంతులు. ఆ భాగ్యానికి దూరమైన నా వంటి బిడ్డలకు ప్రతి అమ్మ లోనూ మా అమ్మే....**







మా అమ్మ బేబీ సరోజిని 17 వ వర్ధంతి. ఆరుగురు బిడ్డల తల్లి. ఆమె రూపము, తేజస్సు, వర్చస్సు చూసిన వారు నేటికీ అమ్మను వర్ణించి అంత రూపాయి కాసంత బొట్టు, నిండుగా గాజులు, ఏ చీర కట్టినా పట్టుచీరయా అనిపించే ఒద్దిక... చెరగని చిరునవ్వు, అడిగిన వారికి పెట్టే గుణము, అపకారికి కూడా ఉపకారము చేసే సంస్కారం, కాళ్ళకు పసుపు, మెడలో నల్లపూసలు, కాసులపేరు... కాళ్ళకు వెండి పట్టాలు, చేతులకు ఎల్లప్పుడూ గోరింటాకు, తలలో ముద్దమందారం, వెనక ముత్తైదువులకు అలంకారమైన నిండు ముడి... అన్నిటికీ మించి కష్టాలు నష్టాలు తూగుటుయ్యాల బ్రతుకులో భగవంతుడు ఒక్కడే దిక్కు అనే అచంచలమైన విశ్వాసంతో నిత్య పూజా కైంకర్యాలు, మళ్ళీ నాన్నకు వ్యాపారంలో రోజుకు 8 గంటలకు తక్కువ లేకుండా సహాయం...కడు పేదలు, సమాజం నిరాదరించిన మూడో మనుషులు, రైల్వే ప్లాట్ ఫాం దీనులకు సైతం ఆకలి తీర్చే అన్నం పెట్టే చేయి, నిత్యం పేద బ్రాహ్మణులు పోషణ .. నా తల్లిదండ్రులు అన్ని చేస్తేనే.... నేను ఈనాడు గౌరవ మర్యాదలతో సమాజంలో నిలిచి ఉన్నా.. వారి ప్రతి ధర్మం నాకు ఆధారమై నడిపించడం యదార్థం.

**అమ్మ స్మృతికి జేజేలు**
**–డా ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది)..**
**భువనేశ్వరి , శ్రీకళ, షణ్ముఖ నాథ్.**

# విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

- విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**కాజులూరు, మార్చి 28 (వార్తాప్రభ) :** విద్యార్థులు కృషి పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు దాత, క్షత్రియ పరిషత్ సభ్యులు జంపన శ్రీనివాసరాజు సమకూర్చిన రూ. 3 లక్షలతో నూతనంగా నిర్మించిన భోజనశాల, సరస్వతీ దేవి విగ్రహాన్ని విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకుల సమక్షంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, ఉత్తమ విద్యతో, ప్రణాళికలతో లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక విద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం గొప్ప కలలను కని వాటి సాకారానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అత్యుత్తమ బోధన,మెరుగైన సౌకర్యాలు అందించేందుకు విశేష కృషి జరుగుతుందన్నారు. రూ. 3 లక్షలు వెచ్చించి విద్యార్థుల కోసం భోజనశాల నిర్మించిన క్షత్రియ పరిషత్ సభ్యులు జంపన శ్రీనివాసరాజును మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వానికి దాతల సహకారం తోడైతే విద్యారంగం మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆనుకుని ఉన్న చెరువును ఆట స్థలంగా అభివృద్ధి చేయాలని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని,సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డేవిడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని బంధాలలో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైనది..... దైవజనులు బేరెకా కిరణ్ పాల్...




**మచిలీపట్నం,మార్చి 28 (వార్తాప్రభ) :** మానవ జీవితంలో అన్ని బంధాల కంటే భార్యాభర్తలు ఎంతో పవిత్రమైన బంధం అని దానిని కాపాడుకోవడానికి ఎంతో స్వచ్ఛత అవసరమని దైవజనులు కిరణ్ పాల్ అన్నారు. మచిలీపట్నం జలాల్ పేట కరుణామయ మినిస్ట్రీస్ పదవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కిరణ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేటి సమాజంలో మానవ విలువలు తగ్గిపోతున్నాయని బంధాలు తెగిపోతున్నాయని ఇది సమాజానికి మంచిది కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర హృదయాన్ని నేర్పరచుకోవాలని తోటి వారిని ప్రేమించాలని పేదవారిని ఆదుకోవాలని అన్నారు. బైబిల్ కురాన్ భగవద్గీత సారాంశం ఒకటేనని కిరణ్ పాల్ అన్నారు. ఈ సందర్భంగా బైబిల్ లోని పలు అంశాలను ఆయన ఆహుతులకు చదివి వినిపించారు. మరో ముఖ్య అతిథి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ బైబిల్ లో వివాహం యొక్క పవిత్రతను చాలా చక్కగా వివరించడం జరిగిందని అన్నారు. వివాహం అన్నిటికంటే ఘనమైనది అన్న బైబిల్ సూక్తి అక్షర సత్యం అని బాలాజీ అన్నారు కానీ నేను మారుతున్న పరిస్థితులలో ఎక్కువ కుటుంబాలలో మనస్పతులు రావటం విడాకులకు దారి తీయడం బాధాకరమని అన్నారు. పవిత్ర రంజాన్ ఉగాది రోజులలో కరుణామయ మినిస్ట్రీస్ పదో వార్షికోత్సవం జరగటం సర్వం మతాల సౌభ్రాతృత్వానికి నిదర్శనం అన్నారు. కరుణామయ మినిస్ట్రీస్ గత పది సంవత్సరాల్లో అనేకమంది పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ మంచి స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా పదో వార్షికోత్సవం కేక్ ని కరుణమయ మినిస్ట్రీస్ నిర్వాహకులు దైవజనులు మువ్వలపాల్ కిరణ్ పాల్, బెరాకా కిరణ్ పాల్,లంకిశెట్టి బాలాజీ ఫాదర్ డేనియల్ తెనాలి నుండి వచ్చిన విజయ్ కుమార్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాశీస్సులు తెలియజేశారు. అనంతరం చర్చిలో క్రీస్తును స్తుతిస్తూ పలు దైవ గీతాలు ఆలపించారు. భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

# ఏప్రిల్ 2 న టెన్నిస్ బాల్ క్రికెట్ టీమ్ సెలక్షన్స్

**మైలవరం,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో వచ్చేనెల అనగా 2 ఏప్రిల్ 2025 న ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టీమ్ సెలెక్షన్స్ జరగనున్నాయి. పురుషులు, మహిళల విభాగాలలో సెలెక్షన్స్ ఉంటాయని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె.అప్పారావు శుక్రవారం తెలిపారు.జిల్లా టెన్నిస్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కె.యస్.స్వామి మరియు ట్రెజరర్ ఎస్.సాయి కృష్ణ లు సెలక్షన్స్ కు అనుమతిని కోరగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అనుమతించి తగిన సహకారాన్ని అందిస్తామని తెలియచేశారు. ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ (మెన్ అండ్ విమెన్) అండర్–19 టీమ్ సెలెక్షన్స్ కి వచ్చే ఆసక్తి గల క్రీడాకారులు వారి యొక్క ఆధార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ (జిరాక్స్) తీసుకొని 2వ తారీఖు ఉదయం గ. 8.30 గంటలకు స్టేడియంలో రిపోర్ట్ చేయాల్సింది గా వారు తెలియజేశారు.ఎంపిక చేసిన అండర్ 19 టీమ్ 2025 ఏప్రిల్ 5 మరియు 6 వ తేదీ లలో జరగబోయే XIIth AP State Under –19 (మెన్ అండ్ విమెన్) టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ –2025 లో పాల్గొంటారని వెల్లడించారు.ఈ సెలెక్షన్స్ నిర్వహించుటకు అనుమతి ఇచ్చిన లకిరెడ్డి హనిమిరెడ్డి కి , ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు లకు ఎన్టీఆర్ జిల్లా టెన్నిస్ బాల్ అసోసియేషన్ వారు ధన్యవాదాలు తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం ఎస్.సాయి.కృష్ణ (8142143653) నెంబర్ ని సంప్రదించవచ్చు అని తెలిపారు.

# 51 మండలాలకు కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తింపు

**రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా**



**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** "రాష్ట్రంలోని 51 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నాం" అని రెవిన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ మండలాలపై అధికారిక ఉత్తర్వులు రాబోయే రెండు, మూడు రోజులలో వెలువడను న్నాయన్నారు. సిసోడియా మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కమిటీ నిశితంగా పరిశీలించిందని చెప్పారు. "ప్రభుత్వం ఎండ ప్రభావిత మండలాల కోసం అవసరమైన చర్యలను తీసుకోవడానికి కట్టుబడి ఉంది. ఈ సమావేశం, పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి, సాంకేతిక పరిశీలన ఆధారంగా నిర్ణయం తీసుకునేందుకు కీలకంగా నిలిచింది" అని పేర్కొన్నారు. అదనంగా, "వివిధ జిల్లాల నుండి వచ్చిన నివేదికలను మేము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి మరియు వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వివరించారు. "డ్రౌట్ మేనేజ్‌మెంట్ మాన్యువల్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు. "ప్రభుత్వం ఎండ పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తోంది. ఒకసారి అధికారిక ప్రకటన వెలు వడిన వెంటనే, ప్రభుత్వం తగిన విధంగా సహాయ చర్యలు చేపడుతు ంది" అని సిసోడియా తెలిపారు. "రైతులు మరియు ఇతర ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సత్వర సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ఎవరూ ఇబ్బంది పడకుండా అవసరమైన నిధులు, సబ్సిడీలు మరియు సహాయక కార్యక్రమాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఆధికారిక ప్రకటన వెలువడిన తర్వాత, ప్రభుత్వం తీసుకునే చర్యల గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని సిసోడియా స్పష్టం చేసారు.

# దేశంలో మీడియా కమిషన్ ఏర్పాటుకు స్వాగతిస్తాం..

- భారతీయ జర్నలిస్టు ధ్రువతార మానికొండ చలపతిరావు
- అంబరాన్ని తాకిన జర్నలిస్టుల ఉగాది సంబరాలు.
- మహిళలకు చీరలు... పిల్లలకు బహుమతులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు... పంచాంగ శ్రవణం





**డాబాగా ర్డెన్స్,మార్చి 28 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించడం పట్ల ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇక్కడ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది నామ సంవత్సర. వేడుకలు అందరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని,అలాగే అనేక ప్రాంతాల్లో హత్యలు జరుగుతున్నాయని ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు మీడియా కమిషన్ ఎంత గానో తోడ్పాటు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులు సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గౌరవ అతిథులుగా హాజరైన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ డీకే బారువ, ఎ సి ఎ మీడియా మేనేజర్ జై కిషన్, ప్రముఖ సంఘ సేవకులు మట్టపల్లి హనుమంతరావు,శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగార్రాజు తదితరులు మాట్లాడుతూ. సమాజానికి జర్నలిస్టులు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. అలాగే క్రమం తప్పకుండా జర్నలిస్ట్ లు ఉగాదితో పాటు అనేక పండుగలు కూడా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ యూనియన్లు సేవలు అందిస్తున్నాయ న్నారు. తమ పరిధి మేరకు. జర్నలిస్టులకు సహాయం అందిస్తున్నామని, అందరు బాగుండాలి అన్నదే తమ లక్ష్యం అన్నారు... ఈ సందర్భంగా ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ బులుసు సాయి కృష్ణ శర్మ నిర్వహించిన పంచాంగ శ్రవణములో ఆదాయం, వ్యయాలు ఆరోగ్యం, పంటలు వంటి అంశాలు విపులంగా వివరించారు... పలువురు జర్నలిస్ట్ ల పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషం గా అలరించాయి.మహిళలు కు చీరలు, పిల్లలు కు బహూమతులు, పంచాంగం పుస్తకాలు పంపిణీ చేసారు.. ఈ ఉగాది సంబరాలు లో విశాఖ జిల్లా అధ్యక్షులు పి.. నారాయణ, కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కె. మదన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కె. శ్రీనివాస్, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు డి. రవి కుమార్, ఎ. సాంబ శివరావు, గొడబ రాంబాబు, బందారు శివ ప్రసాద్,ఎంవీ రాజశేఖర్ తో పాటు వందలాది మంది జర్నలిస్ట్ లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ ధ్రువతార మానికొండ..** భారతీయ జర్నలిజములో మానికొండ చలపతి రావు ధ్రువతారగా నిలిచారని ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులు బాబీ వర్ధన్ కొనియాడారు.. సీనియర్ పాత్రికేయులు ఆకుల అమరయ్య రచించిన మాని కొండ చలపతి రావు పుస్తకం ను ఆచార్య బాబీ వర్ధన్, జర్నలిస్ట్ నాయకులు జి.ఆంజనేయులు, కొండ బాబు, రంగా రెడ్డి, గంట్ల శ్రీను బాబు, పి. నారాయణ తదితరులు చేతులు మీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా బాబీ వర్ధన్ మానికొండ గొప్ప తనము, జర్నలిస్ట్ గా ఆయన సాధించిన అద్భుతాలు, నిరాడంబర జీవితం, ఇతర విశేషాలు వివరించారు...ఈ పుస్తక రచన చేయడం తన అదృష్టం అని అమరయ్య పేర్కొన్నారు..ఉత్తరాంధ్ర ప్రాంతం కు చెందిన మాని కొండ చలపతి రావు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు.. నాటి ప్రధాని నెహ్రూ, ఇందిరా గాంధీ వంటి వారు సైతం మాని కొండ వార్తలు, రచనలుతో పాటు జర్నలిజము ను నిటారుగా నిలబెట్టిన వ్యక్తి గా అభివర్ణించారని అమరయ్య తన ప్రసంగం లో పేర్కొన్నారు.

# నవోదయ పరీక్షా ఫలితాల్లో వివేకానంద స్కూల్ విద్యార్థులు విజయభేరి

- నవోదయ లో సీటు సాధించిన భాను ఫణీంద్ర, ఏంజిల్



**మైలవరం,మార్చి 28 (వార్తాప్రభ) :** మార్చి 26వ తేదీ మంగళవారం విడుదల చేసిన జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఎన్టీఆర్ జిల్లా,మైలవరం పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విజయభేరీ మోగించారు.స్కూల్లో 5వ తరగతి చదువుతున్న కె. భాను ఫణీంద్ర, ఎం.ఏంజిల్ లు 2025–26 విద్యా సంవత్సరానికి 6 వ తరగతి లో ప్రవేశనికి గాను నవోదయ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో పాల్గొని సీటు సాధించారు. బండి రామారావు ఆధ్వర్యంలో నడుపబడుచున్న వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నవోదయ పాఠశాలలో సీట్లు సాధించే విధంగా కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాంధించిన భాను ఫణీంద్ర, ఏంజిల్ లను స్కూల్ ప్రిన్సిపాల్ యం.వి.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పి. రాజారెడ్డి మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.ఇద్దరు విద్యార్థులు ఎల్ కె జి నుంచి ఇదే స్కూల్లో చదువుతున్నారు.

## జగన్ మోహన్ రెడ్డి నీ కలిసి న రాష్ట్ర బీసీ సెల్.. బత్తుల..



**పెనుగంచిప్రోలు, మార్చి 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామనికి చెందిన రాష్ట్ర వై ఎస్ ఆర్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల. రామారావు, శుక్రవారం విజయవాడ తాడేపల్లి క్యాంప్ కార్యాలయం లో ప్రియతమా మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిచ్చారు, జగ్గయ్యపేట నియోజకవర్గం లో పార్టీ బాగోగులు గూర్చి తెలపండి అన్ని బత్తుల కు జగన్ సూచించారు.

## ఎటువంటి శిక్షణ లేకుండా "నవోదయ" లో విజయం సాధించిన యషశ్వి కృష్ణ..



**పెనుగంచిప్రోలు,మార్చి 28 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల పరిధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెల్దుర్తి పాడు గ్రామం కు చెందిన 5 వ తరగతి విద్యార్థిని" చిర్రా, యషశ్వి కృష్ణ " నవోదయ – 2025 ఫలితాలల్లో ఎటువంటి శిక్షణ లేకుండా విజయం సాధించటం జరిగింది. ప్రభుత్వ పాఠశాల లో చదివి విజయంసాధించటం పట్ల మండల విద్యా శాఖ అధికారులు విద్యార్థిని కీ అభినందనలు తెలిపారు, ఈ విజయం ప్రభుత్వ పాఠశాల పై ఒక నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు, ఆ విద్యార్థికి తల్లి దండ్రులకు వెల్దుర్తి పాడు గ్రామ పెద్ద లు అభినందనలు తెలిపారు..

## ముగిసిన గ్రామపంచాయతీ బహిరంగ టెండర్లు



**విస్సన్నపేట,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం విద్యుత్ నీటి సరఫరా సంబంధిత బహిరంగ టెండర్లను గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో పి ఆర్ డి హరికృష్ణ కుమార్ సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. నిర్దిష్ట సమయంలో నిర్దిష్ట స్వల్పమైన ధరకు కోట్ చేసిన టెండర్లను పరిగణలోకి తీసుకోవడం జరిగిందని ఈవో పిఆర్డి ఆయన చెప్పారు.

# సీఎం సాబ్ హమారా కామ్ దేఖో!!

● రామగుండం పవర్ ప్లాంట్ పనులు ప్రారంభించండి ● జనగామ శివాలయం అభివృద్ధికి 6కోట్ల రూ మంజూరు చేయండి ● జెన్కో,ట్రాన్స్కో లలో పనిచేస్తున్న ఆర్టిజెన్స్ రెగ్యులరైజ్ చేయండి ● సింగరేణి మారుపేర్ల సమస్యను పరిష్కరించండి ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**సీఎం సాబ్ హమారా కామ్ దేఖో అంటూ వివిధ డిమాండ్లతో కూడిన విజ్ఞప్తి పత్రాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అందజేశారు. రామగుండం పవర్ ప్లాంట్ పనులు ప్రారంభించండి అని, జనగామ శివాలయం అభివృద్ధికి 6కోట్ల రూ నిధులు తక్షణమే మంజూరు చేయండి అని, జెన్కో ,ట్రాన్స్కో లలో పనిచేస్తున్న ఆర్టిజెన్స్ రెగ్యులరైజ్ చేయండి అని, సింగరేణి మారుపేర్ల సమస్యను పరిష్కరించండి అని విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇదే అంశంపై ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను సైతం విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.

# సింగరేణి కళాశాలలో పాలిటెక్నిక్ ఆఫర్స్!!

● 50% రిజర్వేషన్ ఉద్యోగుల పిల్లలకే
● ఎంట్రెన్స్ రాయండి... సీట్ కొట్టండి
● సింగరేణిలో ఉన్నత విద్య ఉద్యోగ భవిష్యత్తుకు బాట
● సింగరేణి ఆర్జీవన్ అధికార ప్రతినిధి డి.కిరణ్ బాబు

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి కళాశాలలో పాలిటెక్నిక్ ఆఫర్స్ వినియోగించుకొని అంటూ శుక్రవారం సింగరేణి ఆర్జీవన్ అధికార ప్రతినిధి డి.కిరణ్ బాబు ప్రకటన విడుదల చేశారు. పాలీసెట్ ధరఖాస్తు మార్చి 19 నుండి ఏప్రిల్ 19 వరకు చేసుకోవచ్చని, పరీక్ష మే 13వ తేదీన నిర్వహించబడుతుందని వివరాలు తెలియజేశారు. శ్రీరాంపూర్ లోని సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్, సివిల్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ లో ప్రవేశాల కోసం పాలీసెట్ ఉత్తర్వులు కావాలని 50% రిజర్వేషన్ కార్మికుల పిల్లల కోసం కేటాయిస్తున్నామని తెలిపారు. సింగరేణిలో ఉన్నత విద్య ఉద్యోగ భవిష్యత్తుకు బాట అని పేర్కొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

**పర్యావరణానికి హాని కలిగించొద్దు**



**కుత్బుల్లాపూర్ మార్చి 28 (వార్తాప్రభ) :** జిహెచ్ఎంసి పరిధి దాటి ఔటర్ రింగ్ రోడ్డు లోపల వందలాది వారాంతపు సంతలు జరుగుతున్నాయి వారు గల్లీలో మెయిన్ రోడ్లపై పండ్లు కూరగాయలు నిత్యవసరకులు విక్రయిస్తూ చెడిపోయిన కాయగూరలు అక్కడే వదిలివేయడం వల్ల మరునాడు ఉదయం జిహెచ్ఎంసి మున్సిపల్ సిబ్బందికి పని భారం పెరగడం వారు ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా పర్యావర్ణనికి హాని కలిగించే నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు వాడుతూ వినియోగదారులను మోసగిస్తున్నారు. కావున నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా తైబజారును ఏర్పాటుచేసి వేలం పాడి అలా వదిలేసి పోయిన వ్యర్థాలను ఆ వేలంపాటిదారుడే తొలగించే విధంగా వారికి తెలియపరుస్తూ నాణ్యతలేని ప్లాస్టిక్ కావర్లు ఇవ్వకుండా చూసే బాధ్యత కూడా వారికి అప్పగించాలి. ఈ విధంగా వేలంపాట నిర్ణయించినట్లయితే మనం పర్యావరణాన్ని కాపాడిన వారమే కాకుండా కార్మికులకు కూడా పనిభారం తగ్గించినట్టవుతుంది, అలాగే అక్కడ వదిలి వెళ్ళిన కూరగాయలను వేలం పాట పాడిన వ్యక్తి కంపోస్టింగ్ ఎరువుగా మార్చే విధంగా అవకాశం కల్పించాలి.

# దర్యాప్తునకు సహకరించండి.. నటి విష్ణుప్రియకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్:మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెట్టింగ్ యాప్స్ కేసులో నటి విష్ణుప్రియ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. మియాపూర్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని నటి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ కొట్టివేయడానికి, దర్యాప్తుపై స్టే విధించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దర్యాప్తునకు సహకరించాలని విష్ణుప్రియను ఆదేశించిన కోర్టు.. చట్ట ప్రకారం ముందుకెళ్లాలని పోలీసులకు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం చేసిన పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# ప్రకృతిని కాపాడుదాం..పచ్చదనాన్ని పెంపొందిద్దాం!!

● పచ్చదనం పర్యావరణ వ్యవస్థకు పునాది ● మాదకద్రవ్యాల జోలికి పోవద్దు ● జీవితాలు నాశనం చేసుకోవద్దు ● డాక్టర్ కిరణ్మయి డాక్టర్ నరేష్




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలలో మొక్కలను నాటి, చెట్లను సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించాలని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆఫీసర్ డాక్టర్ కిరణ్మయి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్ వారం రోజుల స్పెషల్ క్యాంప్ సందర్భంగా 5వ రోజు యూనిట్ 2, యూనిట్ 3 వాలంటీర్ల ఆధ్వర్యంలో పచ్చదనం, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా యూనిట్ ఆఫీసర్లు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్ మాట్లాడుతూ....ప్రకృతిని కాపాడుదాం, చెట్లను పెంచుదాం పచ్చదనాన్ని పెంపొందిద్దాం అని విద్యార్థులచే నినాదాలు చెప్పించామని తెలిపారు. పచ్చదనం పర్యావరణ వ్యవస్థకు పునాది అని తెలిపారు. మాదాకద్రవ్యాల జోలికి పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని ముఖ్యంగా యువత వ్యసనాలకు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమాజ బాధ్యత వ్యవస్థలో మార్పు తీసుకురావడం కోసం చేస్తున్న కృషి విజయం సాధించాలి అని పలువురు ఈ సందర్భంగా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా విద్యార్థుల విశిష్ట కృషిని గుర్తించి ప్రోత్సాహాన్ని అందిస్తుండడం హర్షనీయమని తెలిపారు.

# లింగాపూర్ మోడల్ స్కూల్లో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"!!

● విద్యార్థినీ విద్యార్థులకు హర్యానా సంస్కృతిపై అవగాహన ● హర్యానా వేషధారణలో ఆకట్టుకున్న ప్రదర్శనలు ● లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**లింగాపూర్ మోడల్ స్కూల్లో గురువారం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు హర్యానా సంస్కృతిపై అవగాహన నిర్వహించామని అన్నారు. వివిధ రాష్ట్రాలలోని సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహార నియమాలు, తదితర విషయాలు పరస్పరం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మూడు నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు హరియాణా రాష్ట్ర భాషను నేర్పిస్తున్నామని అన్నారు. దీంతో పాటు అక్కడి భౌగోళిక పరిస్థితులు, పంటలు, చారిత్రక పరిస్థితులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర, క్రీడలు, కవితలు, జానపద పాటలు, చిత్రలేఖనం తదితర వాటిని నేర్పిస్తున్నమని అన్నారు. హర్యానా వేషధారణలో విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకోవడం కొస మెరుపు.

# క్రీడాకారులు ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

● కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి,ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ నిఖత్ జరీన్,మాజీ అంతర్జాతీయ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్,మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కొరకు ప్రత్యేక శ్రద్ధతో తగిన సౌకర్యాలను సమకూర్చి క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, క్రీడాకారులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్,నేషనల్ కరాటే అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**–శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 57 మంది లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 23,24,000/- ఇరవై మూడు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయినేనీ చంద్రకాంత్ రావు,పోతుల రాజేందర్,చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి,అనిల్ కావూరి,రాజు నాయక్,గణపతి చంద్రమోహన్ సాగర్,పవన్ గౌడ్,శివ సాగర్, శ్రావణి రెడ్డి,మంజుల ల,చర్ల రామకృష్ణారెడ్డి,మాయ బాల నరసింహ,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి,సందీప్ గుప్త, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నీ కలిసిన "మాదిగ చైతన్య సంక్షేమ సంఘం" నూతన కార్యవర్గం



**పేట్ బషీరాబాద్ మార్చి 28 (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు జి.బలరాం, ప్రధాన కార్యదర్శి బి.బాలరాజు కోశాధికారి జి.పరమేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పి.సాయిలు, కె.యాదగిరి, ఏ.అంజనేయులు, కె.గోపాల్ జీ.యాదగిరి ఏ.సత్యనారాయణ, డప్పు రవీందర్, పి. శ్రీహరి జీ.రామ్మూర్తి, కే.రాజు, జి. ఉపేందర్, ఏ.చింటూ, పేట్ బషీరాబాద్ ఏ.వెంకటేష్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఫిదా చేసిన ఆవిష్కార్ సెలబ్రేషన్స్!!

● ఆటపాటలతో హొరెత్తించిన విద్యార్థులు
● విజిల్స్, కేరింతల నడుమ సాగిన వేడుకలు
● విద్యార్థి జీవితం సప్త వర్ణాల ఇంద్రధనస్సు
● అంతర్గాం తహశీల్దార్ సోము రవీందర్
● అంతర్గాం మండల విద్యాధికారి ఏకాంబరం







**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)**శుక్రవారం లింగాపూర్ మోడల్ హైస్కూల్లో నిర్వహించిన ఆవిష్కార్ 2025 సెలెబ్రేషన్స్ చూపరులను ఫిదా చేసినవి. ఈ కార్యక్రమానికి అంతర్గాం తహశీల్దార్ సోము రవీందర్ పటేల్, మండల విద్యాధికారి ఏకాంబరం ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ముందుగా అతిథులకు ప్రిన్సిపాల్ సదానందం పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..... విద్యార్థి జీవితం సప్త వర్ణాల ఇంద్రధనస్సు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని వర్ణాల వలె జీవితంలో సైతం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కుంటూ బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల పేరు, సమాజానికి సేవ చేసే విధంగా ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో హొరెత్తించినారు విద్యార్థులు. విజిల్స్, చప్పట్లు, కేరింతల నడుమ సాగిన వేడుకలో విద్యార్థినీ విద్యార్థులతో పాటుగా పాఠశాల టీచర్లు, ముఖ్య అతిథులు, తల్లిదండ్రులు ఎంజాయ్ చేయడం కొస మెరుపు.

## రంజాన్ సందర్భంగా తగిన వసతులు కల్పించి, మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉంచండి

**జోనల్ కమిషనర్ ఆదేశం**



**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):**రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రత్యేక ప్రార్థనలు,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు.జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు.కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు.పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు.అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు,కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి,ఏసిపి నాగిరెడ్డి,డి ఈ శ్రీదేవి,వైద్యాధికారి డాక్టర్ రవి,ఏఈ ప్రశాంత్,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**వేములవాడ, మార్చి 28 (వార్తాప్రభ):** వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామానికి చెందిన పొన్నం మహేష్ గౌడ్ తల్లి పొన్నం లత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, నాయకులు ఏస తిరుపతి, బాల్ రెడ్డి, గంగం మహేష్, పొన్నం ప్రశాంత్, గుడ్ల మైసయ్య, ఎగుర్ల కొమురయ్య, లచ్చి రెడ్డీ , జడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీ నేతల ఒంటరి పోరాటం.. ఎందుకిలా ..!

వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజనీ వ్యవహారం.. వైసీపీలో చర్చకు దారితీసింది. ఒక్క వైసీపీలోనే కాదు.. రాజకీయ వర్గాల్లోనూ ఈ వ్యవహారం ఆసక్తిగా మారింది. ఒక కాకికి దెబ్బ తగిలితే.. మరికొన్ని కాకులు వచ్చి యాగీ చేస్తాయి. అలాంటిది సొంత పార్టీలోనే రజనీకి ఇప్పుడు మద్దతు లేకుండా పోయింది. వాస్తవానికి రాజకీయ పార్టీల్లో నాయకుల మధ్య విభేదాలు ఉన్నా.. ఒక నాయకుడికి అవమానం జరిగినా.. ఇబ్బంది వచ్చినా.. ఇతర నాయకులు ముందుకు వస్తారు. గతంలో టీడీపీ నేతలు అరెస్టయినప్పుడు.. కేసులు ఎదుర్కొన్నప్పుడు.. ఆ పార్టీలోని నాయకులు ముందుకు వచ్చారు. ధర్నాలు నిరసనలతో రాష్ట్రంలో ఉద్యమాలు నిర్మించారు. వైసీపీకి ఎదురు తిరిగి.. అందరూ ఏకతాటిపైకి వచ్చారు. ఫలితంగా పార్టీ బలం ఏంటో అప్పట్లో తెలిసింది. అంతేకాదు.. పార్టీలో ఐక్యతను కూడా అందరికీ తెలిసేలా చేసింది. కానీ, ఇప్పుడు వైసీపీలో లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి విడదల రజనీ విషయంలోను, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలోనూ ఒంటరిపోరాటమే కనిపిస్తోంది. వారిద్దరే కాదు.. బోరుగడ్డ అనిల్‌కుమార్ కావొచ్చు.. నందిగం సురేష్ కావొచ్చు.. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కావొచ్చు.. ఇలా అనేక మంది నాయకులు తమపై కేసులు నమోదైనా.. పార్టీ నుంచి ఇతర నాయకుల నుంచి మద్దతును కూడగట్ట లేకపోతున్నారు. వారి తరఫున వాయిస్ వినిపించేందుకు, వారి తరఫున బలమైన గళం వినిపించేందుకు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. కేవలం పార్టీ అధినేత జగన్ మాత్రమే ఒకటి రెండు సార్లు వారిని పరామర్శిస్తున్నారు. ఈ తరహా వ్యవహారం.. వైసీపీని ఇరకాటంలో పడేస్తోంది. అంతేకాదు.. సదరు నేతలకు దన్నులేని వ్యవహారం.. కూడా చర్చకు వస్తోంది. గతంలో వారు వ్యవహరించిన తీరు, ప్రస్తుతం వారిపై వచ్చిన ఆరోపణల తీరును కూడా అవి తేటతెల్లం చేస్తున్నాయి. అంతేకాదు.. వారి విషయంలో సానుభూతి కొరవడడం కూడా.. పార్టీ విషయంలో మైనస్ అవుతోంది. ఇప్పటికైనా పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేదాలను కట్టడి చేసి అందరూ ఐక్యంగా ముందుకు సాగేలా జగన్ వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మరి ఏం చేస్తారో చూడాలి.

## ఎమ్మెల్యే ఉగ్ర సారధ్యంలో దివాకరపల్లి లో పర్యటించిన కలెక్టర్, మంత్రి



**కనిగిరి మార్చి 28 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలంలోని దివాకరపల్లి లో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియ శుక్రవారం బయోగ్యాస్ నిర్మాణ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియ మాట్లాడుతూ ఏప్రిల్ 2 వ తేదీన మంత్రివర్యులు నారా లోకేష్, రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ బయోగ్యాస్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో శాఖల వారీగా తీసుకోవలసిన చర్యల పైన అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు.

## కైకలూరు వైస్ ఎంపీపీ గా మంగినేని రామకృష్ణ ఎన్నిక.

**వైస్ ఎంపీపీ ని కైవసం చేసుకున్న కూటమి.**



**కైకలూరు మార్చి 28 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరులో వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఎన్నికల నిర్వహణ అధికారి ఆర్డీవో అచ్యుత అంబరిష్ ఉదయం 11 గంటలకు వారం సరిపడా సభ్యులు ఉండడంతో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులు ఈ ఎన్నికకు గైర్హాజరవడంతో ఈ ఎన్నికల్లో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి కైకలూరు నాలుగో స్టేట్మెంట్ ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కైకలూరు మండలం ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా మంగినేని రామకృష్ణ ఎన్నికైన సందర్భంగా కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ గా ఎన్నికైన మంగినేని రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండపల్లిలో సైబర్ మోసం

**ఖాతాదారుకు తెలియకుండా 42000 ముంబై ఫైనాన్స్ బ్యాంకు కు బదిలీ**

**ఇబ్రహీంపట్నం మార్చి 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లిలో శుక్రవారం బ్యాంకు సైబర్ మోసం వెలుగు చూసింది. ఖాతాదారునికి తెలియకుండా బ్యాంకు ఖాతా నుంచి 42 వేల 500 రూపాయలు మరొకరి ఖాతాకు బదిలీ చేశారు. పూర్తి వివరాలు ప్రకారం కొండపల్లి కొత్త గేటు జర్నలిస్టు మోడల్ కాలనీకి చెందిన వెలమ కృష్ణకుమారికి కొండపల్లి కెనరా బ్యాంకులో సేవింగ్ ఖాతా ఉంది. ఆమె ఖాతాలో 46 వేల రూపాయలు ఉండగా మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో ఆమె ఖాతా నుంచి 32,500 ఒకసారి పదివేల రూపాయలు ఒకసారి ముంబైకి చెందిన యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుకు బదిలీ అయినట్లు తెలిసింది. యూపీఐ ద్వారా ఖాతా నుంచి డబ్బులు బదిలీనట్లుగా బ్యాంక్ అధికారులు సమాచారం ఇచ్చారు. ముంబైకి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుకు బదిలీ చేసినట్లు తెలిపారు. దీనిపై సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

# రాష్ట్రంలో రెండో అతిపెద్ద ఆలయంగా ఉన్న ఇంద్ర కీలాద్రి దుర్గ గుడి ఆలయంలో రాజకీయ దుర్గంధం

***మూడు నెలలు గా ఆలయానికి పర్మినెంట్ ఈఓ నియామకం లేదు***

***వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్***



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో రెండో అతి పెద్ద దేవాలయం బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో రాజకీయ దుర్గంధం ఎక్కువైందని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ ఆరోపించారు. శుక్రవారం ఉదయం విజయవాడ కొత్తపేటలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం పాలనపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బెజవాడ కనకదుర్గమ్మ గుడి కి శాశ్విత ఈ ఓ లేకపోవడంతోఇంచార్జ్ ఈఓ గా ఉన్న రామచంద్ర మోహన్ ఒకేసారి మూడు విధులు నిర్వహిస్తున్నారనిఆలయంలో జరిగే కార్యక్రమాలపై , అభివృద్ధి, అక్రమాలపై దృష్టి సారించలేక పోతున్నారు.. తక్షణమే రెగ్యులర్ ఈఓ ను నియమించాలని పోతిన డిమాండ్ చేశారు. ఐ ఏ ఎస్ స్థాయి అధికారిని ఈఓ గా నియమించాలని సలహా ఇచ్చారు. ఆలయంలో అభివృద్ధి, ఇతర కాంటాక్టు పనులు హిందువులకే ఇవ్వాలన్నారు. అన్య మతాలకు చెందిన వారు కాంట్రాక్టు పనులు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో ఆలయానికి పాలక మండలి నియమిస్తారన్న వార్తలు వస్తున్నాయి పాలక మండలిలో నేరచరిత్ర ఉన్నవాళ్లకి అవకాశం ఇవ్వకూడదని సలహా ఇచ్చారు. సనాతన ధర్మం గురించి పదేపదే మాట్లాడే పవన్ కళ్యాణ్ కాశీనాయన సత్రం కూల్చివేత పై నోరు విప్పాలని పోతిన డిమాండ్ చేశారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రికి మహర్దశే....

**● రోజుకి 100 సంఖ్య నుండి 500 కు చేరుకున్న రోగుల ఓపి సంఖ్య ● కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా సౌకర్యాలు కల్పన ● అయ్యా ఎమ్మెల్యే గారూ అంతా బాగుంది పబ్లిక్ టాయిలెట్స్ కంపు నివారణకు మీ సిబ్బందికి ఆదేశాలు జారీ చెయ్యండి**



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చాక పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి వ్యక్తి గత చొరవతో ఆధునిక సాంకేతిక పరికరాల కల్పన, ఆసుపత్రి ఆధునీకరణతో రోగులకు అన్ని రకాల వైద్యం అందుబాటులోకి తెచ్చారు .దాని ఫలితంగా గతంలో రోజుకు కేవలం 100 మంది రోగులు మాత్రమే ఇక్కడ వైద్య సేవలు పొందేవారు. కేవలం ఒక్క ఓపి కౌంటర్ మాత్రమే ఉండేది. కాల క్రమేణా ఆసుపత్రిలో ఆధునికత పరికరాలు ఏర్పాటు చేశారు. ప్రసూతి విభాగంలో మార్పులు చేర్పులు జరిగాయి. సిజేరియన్ ఆపరేషన్లు కూడా కంట్లో నలక తీసినంత తేలిగ్గా చేస్తున్నారు. వైద్యులు సంఖ్య పెరిగింది. అన్ని విభాగాల సిబ్బంది ని పెంచారు. దాంతో పేద బడుగు బలహీన వర్గాలకు ఆధునిక వైద్యం అందుబాటులో కి సంజీవనిలా వచ్చింది. దాంతో నేడు సుమారు 500 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. ఓపి కౌంటర్లు. సంఖ్య కూడా ఐదు కు చేరింది. ఇటీవలే ఆధునిక సాంకేతిక పరికరాలతో రక్త పరీక్ష యూనిట్ పశ్చిమ ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు. చివరకు గోడలు కూడా అందమైన ఆర్టులతో ఆకర్షణీయమైన రూపంలో ఆహ్లాదకరమైన అనుభూతి కల్పిస్తున్నాయి. అంతా బాగానే ఉంది ""ఇస్తరేసి పంచభక్ష పరమాన్నం వడ్డించి పక్కన అశుద్ధం రాసిన"" చందంగా కే టి రోడ్డు వైపున్న మార్గం వద్ద పబ్లిక్ టాయిలెట్స్ కంపు ని వైద్యులు, రోగులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని గతంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది మున్సిపల్ కమిషనర్ దృష్టికి రాత పూర్వకంగా తీసుకెళ్లినా ఫలితంగా లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి కిరణ్ ని వివరణ అడగ్గా... పబ్లిక్ టాయిలెట్స్ వల్ల భరించలేని దుర్గంధం వస్తోందని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం బాధగా ఉందన్నారు. అయ్యా పశ్చిమ ఎమ్మెల్యే గారూ మీరైనా స్పందించి ఈ సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని ఆసుపత్రి సిబ్బంది రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈ నెల 30 నుండి ఇంద్రకీలాద్రిపై ఉగాది ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ,ఇంద్రకీలాద్రిపైఈ నెల 30 నుండి ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ అధికారులు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా మార్చి 30 న దేవస్థానంలో జరిగే కార్యక్రమాల వివరాలు అధికారులు వెల్లడించారు. జగన్మాత శ్రీ కనక దుర్గ అమ్మవారికి ఉగాది సందర్భంగా స్నపనాభిషేకం నిర్వహిస్తున్నందున – మార్చి 30న – ఉదయం 9 గంటల నుండి భక్తులకు శ్రీ అమ్మవారి, ఉపాలయాలలోని దేవతామూర్తుల దర్శనం లభిస్తుందన్నారు. స్నపనాభిషేక కార్యక్రమం జరుగుతున్నందున.... ప్రధాన ఆలయం మరియు ఇతర ఆలయాల్లో జరిగే సుప్రభాతసేవ, వస్త్రాలంకరణ సేవ, దేవీ ఖడ్గమాలార్చన, రుద్ర హోమం ఆర్జిత సేవలలో భక్తులు పాల్గొనటానికి అవకాశం లేనందున, ఈ ఆర్జిత సేవలు రద్దు చేసి, దేవస్థానమే సర్కారు సేవగా నిర్వహిస్తుందన్నారు. లక్ష కుంకుమార్చన, శాంతి కళ్యాణం, శ్రీ చక్ర నవా వరణార్చన, చండీ హోమం, అష్టోత్తర, సహస్రనామార్చన తదితర పూజలు ప్రతీ రోజూ జరిగే సమయం కాకుండా, కేవలం ఉగాది నాడు మాత్రమే ఉదయం 9 గంటలనుండి ప్రారంభం అవుతాయనివసంత నవరాత్రులు ప్రారంభం సందర్భంగా – శ్రీ కనకదుర్గమ్మ వారికి –ఉగాది రోజున మల్లెపూలు, మరువముతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించబడునన్నారు. పుష్పార్చన ఆర్జిత సేవ టికెట్లు దేవస్థానం వెబ్ సైట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాట్సాప్ సేవల నెంబర్ :9552300009 ద్వారా భక్తులకు అందుబాటులో కలవనిమధ్యాహ్నం 3 గంటలకు – ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి – వెండి రథోత్సవం ప్రారంభం అవుతుంది. శ్రీ మల్లేశ్వర మహామండపం నుండి బ్రాహ్మణవీధి మీదుగా వన్ టౌన్ పురవీధులలో ఆది దంపతులు వెంచేసిన వెండి రథం విచ్చేసి, భక్తులతో పూజలందుకుని తిరిగి దేవస్థానం చేరుకుంటుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ తెలిపారు.



# ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోలు -వచ్చే ఖరీఫ్ నాటికి ఆర్ ఎస్ కే లకు ప్రత్యేక శిక్షణ

***రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ సభ్యులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం***



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం విజయవాడ కానూరు సివిల్ సప్లై భవనంలో జరిగింది. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సంస్థ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. అందరూ గర్వపడే విధంగా ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ ఎస్ కే లకు ట్రైనింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అందుకుగాను 8,138 కోట్ల రూపాయలు నగదు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడానికి దీపం–2 పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో తొలి ఉచిత సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు (మార్చి 31, 2025) వరకే గడువు ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు దీపం–2 పథకం ద్వారా 98 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్‌ను పొందారని ఆయన వివరించారు. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయబడతాయి. నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చు. పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ అందించబడుతుంది. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ అవుతుంది. ఈ పథకానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, సమాచారం లోపం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967 కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వివరించారు. ప్రైవేటు గోడౌన్‌ల వద్ద ఏ ఐ కెమెరాలు – గ్రీన్ హౌస్ గోడౌన్‌లుగా మార్పు రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, భద్రత మరియు నిర్వహణను సమర్థవంతంగా చేయడమే లక్ష్యంగా ప్రైవేటు గోడౌన్ వద్ద ఏ ఐ కెమెరాల ఏర్పాటు – గోడౌన్‌లో ఉన్న సరుకు నిల్వ, భద్రతను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించేందుకు ప్రతి గోడౌన్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం. అదేవిధంగా ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సాహం జరుగుతుందన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా హాస్టల్స్ లకు లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తృణధాన్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. త్వరలో చౌక ధర దుకాణాల నుంచి రాగి, కొర్రలు, సజ్జలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.. దీనిపై విధివిధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా తృణధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని 45 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. సితార ప్రాంతానికి చెందిన దారపనేని చెన్నకేశవులుకు భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం సీఎం ఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి అందజేశారు. చెన్నకేశవులు అనారోగ్యం బారిన పడటంతో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 20 వేలు మంజూరయ్యాయి. అందుకు సంబంధించిన చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండగా నిలుస్తుంది కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు అలుగుండ్ల సుబ్బారెడ్డి, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా ను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాను శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదం అందజేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీ ఆన్ అబ్సెన్స్ ఆఫ్ మెంబర్ ఫ్రమ్ ది సిట్టింగ్ ఆఫ్ ది హౌస్ లో సభ్యుడిగా తనని నియమించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదములు తెలిపారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్

**కళ్యాణ మండపాలు,కళాశాలల్లో,ఫ్రూట్ మార్కెట్ లో ఆకస్మిక తనిఖీలు**





**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి సితార ఫంక్షన్ హాల్, విద్యాధరపురం, ఫ్రూట్ మార్కెట్ లోని సాయి అమృత ఫ్రూట్స్, తాజ్ అండ్ కో, కే ఆర్ కే ఫ్రూట్స్, మొగల్రాజపురంలో ఉన్న శ్రీ శ్రీనివాస గ్రావిటీ జూనియర్ కాలేజీలో ఆకస్మిక తనఖీ నిర్వహించారు సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ తనిఖీ లో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు

**హుండీలు ద్వారా రూ 2 లక్షల 87 వేల 482 ఆదాయం**



**విజయవాడ పశ్చిమ మార్చి 28: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక కొత్తపేట ఆంజనేయవాగు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి యడ్లపల్లి సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ హుండీల లెక్కింపులో స్వామివారికి 2 లక్షల 87 వేల 482 రూపాయల నగదు ఆదాయం లభించింది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ నుండి సుధీర్ కుమార్ , వెంకటరెడ్డి పాల్గొన్నారు. అలాగే శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం అర్చకులు విన్నకోట శ్రీనివాసరావు శర్మ, పరాశరం పవన్ కుమార్ ,పలువురు భక్తులు భక్తి ప్రపత్తులతో హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తులకు రక్షణ ముస్లింలకు ఉన్నత స్థితి కల్పిస్తాం

● ఇఫ్తార్ విందు లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ● జకాత్ పేరుతో ఇతరులకు సాయం చేసే గుణం ముస్లిం సోదరులకు ఉంది.. సి ఎమ్ ● వక్ఫ్ భూముల పరిరక్షణ అభివృద్ధి ఆయన లక్ష్యం ● బెజవాడ లో మాత్రం ఇద్దరి కబంధ హస్తాల్లో 45 ఎకరాల వక్ఫ్ భూములు ● భారీ షెడ్లు అక్రమ నిర్మాణాలు నిద్ర నటిస్తున్న వి ఎమ్ సి అధికారులు







(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్లింల సంక్షేమానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ.5,300 కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రిచంద్రబాబు గత ఏడాది కంటే రూ.1,300 కోట్లు పెంచామన్నారు. వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించి, మత సామరస్యాన్ని కాపాడటంతో పాటు ముస్లింలకు ఉన్నత స్థితి కల్పిస్తామని ఒకవైపు హామీ ఇస్తుండగా రాజధాని అమరావతి కి అనుసంధానంగా ఉన్న బెజవాడ లో రెండు కుటుంబాల వ్యక్తులు తరతరాలుగా వక్ఫ్ ఆస్తులు కబ్జా చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి పెత్తనం చెలాయిస్తురని పలువురు ఆరోపిస్తున్నారు. చట్ట బద్ధమైన హెచ్చరిక బోర్డు పెట్టిన వారే ఈ స్థలం ఆక్రమించారనే ప్రచారం జరుగుతోంది. విజయవాడలోని భవానిపురం ఇరన్ యార్డు వెనుక సర్వే నెంబర్ 10 లో ఉన్న సుమారు 45 ఎకరాల వక్ఫ్ భూముల్లో భారీ షెడ్లు నిర్మించారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఇంకా నిద్ర నటిస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మికత్వం... ఈ సద్గుణాలకు ప్రతీక ముస్లింలు అని ధనవంతులు పేదలకు సహాయం చేయడం ఖురాన్ నేర్పిన మంచి గుణమని గురువారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో సి ఎమ్ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కానీ ఖురాన్ నేర్పిన పాఠం పక్కన పెట్టినట్లు ఈ భూముల అక్రమంగా ఆక్రమించారు. మైనార్టీలతో టీడీపీకి ఎంతో అనుబంధం ఉందని ఉమ్మడిరాష్ట్రంలో ముస్లింలకు టీడీపీ పాలనలోనే న్యాయం జరిగిందన్నారు.ఎన్టీఆర్ మొదటిసారిగా మైనారిటీ ఫైనాన్స్ కమిటీ ఏర్పాటు చేస్తే,తాను ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూను రెండో భాషగా అమలు చేశానని సి ఎమ్చెప్పారు. మక్కా యాత్రకు వెళ్లే వారికి హైదరాబాద్లో హజ్ భవనంనిర్మించామన్నారు. కడపలో హజ్ భవనం నిర్మాణానికి శ్రీకారం చుడితేవైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టేసిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకుకమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉమ్మడిగా ఉన్నప్పుడు హైదరాబాద్లో విభజన తర్వాత కర్నూలులో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేయించామన్నారు. ఇమామ్లకు గౌరవవేతనం మొదటిసారిగా టీడీపీఅమలు చేసిందని సి ఎమ్ చెప్పారు బాగానే వుంది ఈ 45 ఎకరాల్లో హజ్ హౌస్ నిర్మించి ఆ 45 ఎకరాల చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని నగరంలో పలువురు ముస్లింలు విజ్ఞప్తి చేస్తున్నారు. మహాత్మా గాంధీ కమర్షియల్ కాంప్లెక్స్, జవహర్ ఆటోనగర్, ఐరన్ యర్డ్, వస్త్రలత, తదితరు నిర్మాణాలు వల్ల వేలాది కుటుంభాలకు జీవనోపాధి కల్పించారు. అలాగే హుజ్ హౌస్, కమర్షియల్ షాపుల నిర్మాణం వల్ల వేలాది ముస్లిం కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన వారౌతారని నగర ముస్లింలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జకాత్ పేరుతో పేదలకు సహాయంచేసే గుణం ముస్లింలకు ఉందని గురువారం ఇఫ్తార్ విందులో కొనియాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిజం చేస్తూ ఇకనైనా 45 ఎకరాల పై ఇప్పటి దాకా ఆదాయం పొందిన ఆ రెండు కుటుంబాల వ్యక్తులు స్వచ్ఛందంగా వైదొలగిన వేలాదిమంది ముస్లింల జీవనోపాధికి సహకారాన్ని అందించాలని పలువురు ముస్లిం పెద్దలు కోరుతున్నారు

## రంజాన్ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ



**ఇబ్రహీంపట్నం మార్చి 28 (వార్తా ప్రభ ప్రతినిధి):-**మండల పరిధిలోని కాచవరం గ్రామంలో పారిశుధ్య కార్మికులకు రంజాన్ పండగ సందర్భంగా మండల ప్రభుత్వ ఖాజీ షేక్ నాగుల్ మీరా బట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం సాటి వారికి సహాయపడటం అని, తమతో పాటు పేదవారు కూడా పండగ సంతోషంగా జరుపుకునేందుకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. సంపాదించిన దాంట్లో ప్రతి ఒక్కరు విధిగా జకాత్ పంపిణీ చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో దేవుని ధైర్యంతో పాటు పుణ్య కార్యాలు చేయాలని తెలిపారు.

## కానూరు గ్రామం అగ్రికల్చర్ సొసైటీ మహాసభ సమావేశం



**మచిలిపట్నం మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మండలం కానూరు గ్రామం పిఎస్సిఎస్( ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీ) ఇంచార్జ్, అసిస్టెంట్ రిజిస్టర్ పి. రాము అధ్యక్షతన శుక్రవారం గ్రామంలో మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా తెలుగు అధ్యక్షులు, మాజీ ప్రెసిడెంట్ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. మహాసభ సమావేశంలో సొసైటీ జమ, ఖర్చులు ,లోన్స్ ,స్టాండింగ్ వాయిదా మీరిన బకాయిల వివరాలలో సంఘ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సంఘం కంప్యూటరైజేషన్ చేసి సంఘం లావాదేవీలను ఆన్లైన్లో జరపాలని తీర్మానించారు. సంఘ సభ్యులకు రసీదులను కంప్యూటర్ బిల్లులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ దివి మహేష్, జొన్నల నాగమల్లేశ్వరరావు, గణపబత్తుల కన్నయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నాన్న హెచ్చరికలు



దారి చూపిన వాడు
మదిని గెలిచిన వాడు
అట్టి వాడే మహిని
గౌరవింపగ రేడు
భువిని పచ్చని చెట్టు
ప్రాణ వాయువు చెట్టు
త్యాగానికి చిహ్నము
పోయు ఆయువు చెట్టు
ముప్పు తెచ్చును అహము
అక్షరాలది నిజము
విడిచిపెడితే మేలు
జీవితాల్లో జయము
గుండె గుండెకు తెలుసు
మనసు బంగరు గొలుసు
అదువు తప్పితే ఇక
అగును కంట్లో నలుసు
అహము పెంచును ధనము
పాడు చేయును గుణము
జాగ్రత్త! అవసరము
లేకపోతే హతము

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు

## నందిగామకి త్వరలో 25 నుంచి 50 పడకల ఆయుష్ పరిశోధన ఆసుపత్రి

### ఎంపి కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ బదులు




**విజయవాడ పశ్చిమ మార్చి 28 (వార్తా ప్రభ ప్రతినిధి)**నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపిస్తే తక్షణం ఆమోదం తెలుపుతామని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ లోక్ సభలో శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు.. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కోరినట్లు నందిగామలో ఏర్పాటు చేయబోయే ఆయుష్ రీసెర్చ్ హాస్పటల్ లో ఆయుర్వేదం, యునాని, హెూమియోపతి, నేచురోపతి విభాగాలకు చెందిన డాక్టర్లు, మందులను కూడా అందుబాటులో వుంచటం జరుగుతుందన్నారు.ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ ఏ ఎమ్) కింద నందిగామలో ఆయుర్వేదం, యునాని, హెూమియోపతి, నేచురోపతి విభాగాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ను స్థాపించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 3000కి పైగా ఆయుష్ ఆసుపత్రులు స్థాపించబడ్డాయని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018లోనే నందిగామలో 25 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ పరిశోధనా ఆసుపత్రి కోసం ఆయుష్ శాఖకు భూమిని కేటాయించిందని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన ఒక సర్వే లో స్థానిక ప్రజలు 60-65% శాతంమంది ఆయుష్ చికిత్సలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిందని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు కి సంబంధించి ప్రతిపాదనలు వీలైనంత త్వరగా పంపించేందుకు కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటనలో తెలిపారు.

## సంప్రదాయ నృత్యాలకు వేదిక కానున్న శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం

### ఉగాదినాడు దక్షిణోత్తరం ప్రత్యేక నృత్య ప్రదర్శనలు

**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరంపర ఫౌండేషన్, హైదరాబాద్ వారు ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు ఆలవాలమైన నృత్య కైంకర్యాలను గుడి సంబరాలు పేరిట గత పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ప్రముఖ దేవాలయాలలో ఏర్పాటు చేస్తున్నారు.ప్రాచీన కాలంలో భగవంతునికి జరుపు కైంకర్యాలలో నృత్య కైంకర్యం కూడా ఒకటిగా ఉండేది.వేర్వేరు ప్రాంతాలకు చెందిన వివిధ నాట్య కళలలో సుప్రసిద్ధులైన కళాకారులచే భగవంతుని సన్నిధిలో నాట్య ప్రదర్శనను ఏర్పాటు చేయడం అంటే ప్రాచీన సంస్కృతిని, సనాతన ధర్మమును పరిరక్షణ చేసినట్లే అనే భావనతో వారు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారు.సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ప్రదర్శించే రెండు నృత్య సంప్రదాయాల యొక్క అద్వితీయ సంగమంగా భరతనృత్యం, కథక్ఈ రెండు శాస్త్రీయ నృత్య ప్రక్రియలను కలిపి దక్షిణోత్తరం కార్యక్రమం లో చూడవచ్చు.( దక్షిణోత్తరం పేరిట భరతనృత్యం, కథక్ నృత్య ప్రదర్శన జరుగుతుంది.)కేంద్ర సంగీత, నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు,ప్రఖ్యాత కళాకారులు నిరుపమ, రాజేంద్ర ప్రధాన కళాకారులుగా అభినవ డాన్స్ కంపెనీ, బెంగళూరు ఈ ప్రత్యేక ప్రదర్శనను పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్నారు.దక్షిణోత్తరం అంటే దక్షిణ (దక్షిణ భారత) మరియు ఉత్తర (ఉత్తర భారత) సంప్రదాయాల యొక్క సామరస్యపూర్వకమైన కలయికను ప్రదర్శిస్తుంది. ప్రఖ్యాతి గాంచిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో కొత్త గోపుర ప్రాంగణంలో కళావేదిక పై అమ్మవారి సన్నిధిలో వసంత నవరాత్రులు ప్రారంభం అవుతున్న ఉగాదినాడు ( మార్చి 30)సాయంత్రం ఆరు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ ప్రకటించారు.

## రోబోటిక్స్ తో ఉజ్వల భవిష్యత్తు

### ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ డైరెక్టర్ ఎస్ ప్రదీప్ కుమార్






**విజయవాడ పశ్చిమ, మార్చి 28:(వార్తా ప్రభ ప్రతినిధి)**నిత్య నూతనంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్, ఎల్ ఒ టి టెక్నాలజీలతో రోబోటిక్స్ భవిష్యత్తు మరింత ఉజ్జ్వలంగా మారనుందని స్మార్ట్ హెూమ్స్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ డైరెక్టర్ ఎస్ ప్రదీప్ కుమార్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఫిజిక్స్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం రోబోటిక్స్ అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ ప్రారంభమైంది. రోబోట్ల రూపకల్పన, నిర్మాణం, ప్రోగ్రామింగ్, నిర్వహణ అంశాల్లో ప్రాథమిక అవగాహన కలిగించడం, సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, సృజనాత్మకతను పెంపొందించడం ప్రధానాంశాలుగా వర్క్ షాపులో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రోబోటిక్స్ అధ్యయనం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, విద్యార్థులకు ప్రాబ్లమ్-సాల్వింగ్ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం రంగాల్లో అవగాహన పెంచుతుందన్నారు. రోబోటిక్స్ ద్వారా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై పట్టు సాధించవచ్చన్నారు. భవిష్యత్తులో రోబోట్స్ ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పరిశ్రమలు, స్పేస్ ఎక్స్ప్లోరేషన్ రంగాలతో పాటు రోజువారీ జీవనంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, సీరియల్ కమ్యూనికేషన్, ఐ ఆర్ సెన్సార్లను ఉపయోగించి లైన్-ఫాలోయింగ్ రోబోట్ల వంటి ప్రాయోగిక ప్రాజెక్టులు విద్యార్థుల చేత చేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ నిత్య నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నావిగేషన్, పాత్ ప్లానింగ్ సాంకేతికత, ఫుడ్ డెలివరీ రోబోట్, టెక్స్ట్-టు-స్పీచ్ సాంకేతికత తదితర ప్రాయోగిక ప్రాజెక్టుల గురించి రెండు రోజుల కార్యక్రమంలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఎం.ఆర్ ఉదయ్ కుమార్ కార్యశాల లక్ష్యాలు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, అధ్యాపకులు ఎ.హెచ్.డి. ప్రకాష్, డాక్టర్ వి.రవికుమార్, బి.శృతి పాల్గొన్నారు.

## పామూరు పట్టణంలోని ఈద్గా లో పరిశుభ్రత పనులను పర్యవేక్షించిన టిడిపి ముస్లిం శ్రేణులు



**కనిగిరి మార్చి 28 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఈద్గాలో శుక్రవారం పరిశుభ్రత పనులను పామూరు టిడిపి ముస్లిం శ్రేణులు పర్యవేక్షించారు. పవిత్రమైన రంజాన్ నవాజ్ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నిష్టతో జరుపుకునేందుకు ఈద్గా ను పరిశుభ్రం చేసి, నమాజ్ కు విచ్చేసే ముస్లిం సోదరుల సౌకర్యార్థం శుభ్రత తో కూడిన మ్యాట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని షేక్ గౌస్ బాషా, సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, అష్రఫ్ చిన హాజీ మలన్, ఫత్తు మస్తాన్, హాజీ గౌస్, జిలాని భాష, ఆర్ ఆర్ రఫీ, రహిమాన్, సుబహాని, అస్లీమ్ తదితర టిడిపి ముస్లిం శ్రేణులు పేర్కొన్నారు.

## ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో దాతలు సౌజన్యంతో ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ల అందజేత



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ ఎస్ వి. రాజ శేఖర్ బాబు, సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వేసవి కాలం లో ట్రాఫిక్ సిబ్బంది కి నాణ్యమైన మిల్టన్/సెల్లో వాటర్ బాటిల్, ఎలెక్ట్రాల్ సాచేట్స్, నాప్కిన్స్, ఫాస్ట్ ట్రాక్ కళ్ళజోడు, వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ తదితర వస్తువులతో కూడిన కిట్ బ్యాగ్ అందించారు. విజయవాడ నగర దాతలు డాక్టర్ రమేష్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్, లక్ష్మణ చౌదరి , హరివిల్లు యజమాని సౌజన్యం తో అందజేశారు. ఎస్ వి. రాజ శేఖర్ బాబు, సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారికి వేసవి కాలంలో విధి నిర్వహణలో వడదెబ్బ తగలకుండా కిట్ బ్యాగ్ అందజేసి నందుకు సిబ్బంది దాతలకు మరియు పోలీస్ కమీషనర్ వారికీ ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పోలీసు కమిషనర్ ఎస్ వి. రాజ శేఖర్ బాబు తో పాటు ట్రాఫిక్ డి.సి.పి. ఎం. క్రిష్ణ మూర్తి నాయుడు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. ఎ.వి.యల్. ప్రసన్న కుమార్, డి.సి.పి.లు శ్రీమతి కే.జివి.సరిత, డి.సి.పి.అడ్మిన్, యస్.బి.టి. ఉదయరాణి, ప్రసాద్ , ఏ.సి.సి.పి.లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## రైస్ కార్డుదారులు ఈకేవైసి చేయించుకోండి



**చేజర్ల మార్చి 28 (వార్తాప్రభ)** మండలం నందలి రైస్ కార్డుదారులు చాలా మంది ఇంకనూ తమ రైస్ కార్డులకు సంబంధించి ఈకేవైసి నమోదు చేయించుకోలేదని తెలిపారు. ఈకేవైసీ చేయించుకోని కార్డులు తొలగించుటకు అవకాశం ఉందని గుర్తు చేశారు.అందరూ కార్డుదారులు మీ డీలర్ వద్ద గాని వీఆర్వో వద్దకు గానీ వెళితే వెంటనే వారు ఈకేవైసీ చేస్తారని ఈ సంధర్భంగా పేర్కొన్నారు. శుక్రవారం డీలర్ల సమావేశంలో తహశీల్దారు బి.మురళి మాట్లాడుతూ ఆయా పరిధిలో ఉన్న డీలర్లు మరియు విఆర్వో లు రైస్ కార్డులు ఉన్న ప్రతి కార్డుదారుడికి సమాచారం అందజేయాలని ఆదేశించారు. త్వరగా ఈ ఈకేవైసి ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో రైస్ డీలర్లు పాల్గొన్నారు.

## పశ్చిమ తహసీల్దార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఈ వేసవి కాలం ఎండ వేడికి బాటసారుల దాహర్ది తీర్చడం కోసం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రము ను తహసీల్దార్ ఇంతియాజ్ పాషా చేతులు మీదుగా ప్రారం భిం చారు. తొలిరోజు మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ లు రెపకా రాణి, విజయలక్ష్మి, వీఆర్వో లు సిరి వెన్నెల, ఇంద్రజ, ఝాన్సీ, ఇందిర పాల్గొన్నారు. ఈ కార్యాలయం, భవానిపురం మెయిన్ రోడ్ కి అనుకొని ఉండడం వలన రహదారి ప్రయాణికులు కు, బాటసార్లు కు, ఆటో రిక్షా, ముఠా కార్మికులు కు, దప్పిక తీర్చు కోవడానికి చాలా ఉపయోగం గా వున్న స్థలం లో ఉందని తహసీల్దార్ కార్యాలయం చేసిన ఈ ఏర్పాటు పట్ల ప్రజలు హర్షిస్తున్నారు.

# అప్పులపై కాంగ్రెస్ అబద్ధాల తిప్పలు

**పార్లమెంటు సాక్షిగా బయటపడ్డ కాంగ్రెస్ బండారం**
**మహాకుంభమేళ తరహాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ**
**శాసన మండలిలో ప్రజా సమస్యలు లేవనెత్తడంలో ముందున్న బీఆర్ఎస్**
**-బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అప్పులపై కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేయడానికి ఎన్ని తిప్పలు పడుతున్నా పటాపంచలువుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అప్పులపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం పార్లమెంటు సాక్షిగా బయటపడిందని తెలిపారు. రాష్ట్ర అప్పులు మొత్తం రూ. 4 లక్షల 42 వేల కోట్లు అని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దాన్ని రెండింతలు చేసి రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు సహచర ఎమ్మెల్సీలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసన మండలి ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ఇప్పటికైనా నిజాలు చెప్పాలని సూచించారు. అబద్ధాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన భారీ అప్పులపై ప్రజల దృష్టిని మళ్లించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన సభలో చెప్పారని, మరి ఆ ప్రాజెక్టులను వినియోగించుకొని సాగుకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నా కూడా పంతానికి పోయి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీళ్లు మిగిలిస్తున్నదని విమర్శించారు. నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ? అని నిలదీశారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం జరుగుతుందని, మహాకుంభమేళ తరహాలో జరగబోయే రజతోత్సవ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. ఇక శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించిందని, సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని వివరించారు. అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని, ప్రజలు, రైతులు, మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలియజేశామని, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని గుర్తు చేశారు. ఫీజు రియింబర్స్ మెంట్ పై మేము చేసిన పోరాటానికి దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని, ఆ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందని వివరించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుషపదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యకరంగా మాట్లాడారని, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చరిత్రలో నల్ల మరకగా ఉండిపోయిందని తెలిపారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తూనే ఉంటామని, కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూనే ఉంటామని ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు.

**అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకు సహకరించండి**-అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి సహకరించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్ ను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులతో పాటు బండా ప్రకాశ్ ముదిరాజ్ ను కలిసి ఎమ్మెల్సీ కవిత వినతి పత్రం అందించారు. విగ్రహ ఏర్పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత ఇనుమడింపజేస్తుందని, అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం బీసీల చిరకాల కోరిక అని తెలిపారు. తెలంగాణ జాగృతి పోరాటాలతో గతంలో అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఉదాత్తమైన భావాలు చట్టసభల్లో నిరంతరం ప్రతిఫలించడానికి మహోన్నత వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డిప్యూటీ చైర్మెన్ ను కలిసిన వారిలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్, కొట్టాల యాదగిరి ,ఎత్తరి మారయ్య, గోపు సదానందం, విజేందర్ సాగర్ ,రాచమళ్ల బాలకృష్ణ , డి కుమారస్వామి , సాల్వాచారి, డి నరేష్ కుమార్ , వంజరి ప్రవీణ్, ఏల్చాల దత్తాత్రేయ , అశోక్ యాదవ్ ,లింగం శాలివాహన , పుష్ప చారి , మధు ,విజయ్ జితేంద్ర తదితరులు ఉన్నారు.

## సేవ తత్పరులు తాడిబోయిన రామస్వామి యాదవ్ నేతృత్వంలో ఉగాది కవి సమ్మేళనం








**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):** ఉగాది కవి సమ్మేళనము శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయిగారు జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లతగారు తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి కటకం వెంకటరామశర్మ, ఆర్కిటిక్‌బి యెండూరి సురేష్ బాబుగారులు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప జేస్తుంటాడు" అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, జి.వి.రావు, సత్యనారా యణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో జుమాతుల్ విడా ప్రత్యేక ప్రార్ధనలు.



**గన్నవరం, మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామం నందు జామియా మస్జిద్ నందు రంజాన్ నెల చివరి శుక్రవారం ప్రార్ధనలు జుమాతుల్ విధ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జిద్ ఇమామ్ హఫీజ్ హసీన్ ఇక్బాల్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు 'జుమా' (శుక్రవారం) ఎంతో ఉత్తమమైనది, ఈ రోజును 'ఈదుల్ మోమినీన్' (పండగ వంటి దినం) అని కూడా అంటారు అని, పవిత్ర రంజాన్ మాసంలో వచ్చే చివరి శుక్రవారాన్ని 'జుమ్మతుల్ విదా' (రంజాన్ మాసాన్ని వీడ్కోలు పలికేది)గా భావిస్తారని, పవిత్ర రంజాన్ నెలలో చేసిన పుణ్య కార్యక్రమాలు ఇతర రోజుల్లో చేసిన పుణ్యం కంటే 70 శాతం అధిక ఫలం ఇస్తుందని మహ్మద్ ప్రవక్త ప్రబోధించారని ఈ మాసంలోని 'జుమ్మతుల్ విదా' చివరి శుక్రవారం ప్రత్యేకంగా నిలుస్తుంది అనీ, ఈ రోజున ప్రతి ముస్లిం తప్పనిసరిగా నమాజు చేయాలని ఖురాన్ స్పష్టంచేస్తోంది, ఇది పండగ నమాజు కంటే ఉత్తమమని 'హదీస్' చెబుతోందని రంజాన్ మాసంలో పాటించిన రోజాలను (ఉపవాస దీక్షలను) మననం చేసుకుంటారని, తెలిసి, తెలియకుండా జరిగిన పొరపాట్లను మన్నించమని అల్లాహ్‌ను వేడుకుంటారని, . ఇక ఈ రోజున దాన, ధర్మాలు సైతం అధికంగా చేస్తుంటారని వివరించారు. **బాధాతప్త హృదయంతో..** 'అల్‌విదా మహే రంజాన్ అల్‌విదా' (వీడ్కోలు రంజాన్ మాసమా నీకు వీడ్కోలు).. ఇన్నాళ్లు అల్లాహ్ కరుణాకటాక్షాన్ని ప్రసాదించి, కోరికలను తీర్చి పాపాలను కడిగేసిన పవిత్ర మాసమా నీకు వీడ్కోలు.. తెలిసీ తెలియక పవిత్ర మాసంలో చేసిన తప్పులను క్షమించి మా రోజాలను, దువాలను స్వీకరించు.. అంటూ అల్లాహ్‌ను ప్రార్థించే ప్రత్యేక రోజు కావడంతో దీనికి అంత ప్రాముఖ్యత చేకూరింది. తిరిగి రంజాన్‌ను చూసే భాగ్యం ఉందో లేదో, కానీ తాము ఇన్నాళ్లు ఆచరించిన రోజాలు, దాన, ధర్మాలను స్వీకరించాలని కన్నీటితో ముస్లింలు వేడుకుంటారు. ఈ ప్రత్యేక ప్రార్ధనలను మస్జిద్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు.

## వైసీపీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడిగా పోరంకి శ్రీనివాస రాజు (బాబ్జి) శుభాకాంక్షలు తెలిపిన జోగి



**ఇబ్రహీంపట్నం,మార్చి 28 (వార్తా ప్రభా ప్రతినిధి):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడిగా పోరంకి శ్రీనివాస రాజు (బాబ్జి) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, జోగి శ్రీనివాసరాజును శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోరంకి కి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కొండపల్లికి చెందిన శ్రీనివాస రాజు వైసీపీలో చురుగ్గా ఉన్నారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి జోగి రమేష్ మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కళలు కళాకారులకు పుట్టినిల్లు మచిలీపట్నం



**మచిలిపట్నం మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ తెలుగు రచయితల సంఘ అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ ఇటీవల నిర్వహించిన ప్రపంచ రచయితల మహాసభలు ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని అన్నారు. కళలు, కళాకారులకు మచిలీపట్నం పుట్టినిల్లు అని అన్నారు. 22 సంవత్సరాల పాటు భావ తరంగిణిసాంస్కృతిక పత్రికగా, తదుపరి గత మూడు సంవత్సరాల నుంచి సాంస్కృతిక సంస్థగా విశేషమైన సేవలు అందిస్తోందన్నారు. ప్రపంచ రచయితల సంఘ కార్యదర్శి డాక్టర్ జి.వి . పూర్ణచంద్ మాట్లాడుతూ భాష సంస్కృతి పరిరక్షణకు అన్ని సంస్థలు గట్టి కృషి సాగించాలన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని నేటి తరానికి అందించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. సాహితీ వేత్త డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ కళా వికాసం లేకపోతే సమాజ వికాసం ఉండదని వ్యాఖ్యానించారు. ప్రముఖ న్యాయవాది సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేవికళలేననీ చెబుతూ ప్రతి పట్టణంలో కార్యక్రమాల నిర్వహణకు ఆడిటోరియం నిర్మాణాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ తమ దేవాలయంలో ఉత్సవాల సందర్భంగా అన్ని కళలకు ప్రాధాన్యతని స్తున్నట్లు చెప్పారు. సభలో బావతరంగిణి అధ్యక్షుడు భవిష్య ప్రసంగించారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు ఆలపించిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త రచయిత ఆచార్య డాక్టర్ కొప్పరపు నారాయణమూర్తి కి ,మైక్రో చిత్ర కళాకారిణి నడకుదురు సుజాతకు భావతరంగిణి ఉగాది ప్రతిభా పురస్కారాలను బహుకరించారు. గాయని కాళీపట్నపు ఉమ పురస్కార గ్రహీతలను పరిచయం చేశారు. కార్యక్రమంలో భాగంగా పేరిణి శ్రీనివాస్ పేరిణి శివతాండవ నృత్యం, చేబ్రోలు రాజ సులోచన వారి బృందం పురందరదాసు అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు కీర్తనల కార్యక్రమాన్ని మాజేటి లక్ష్మీకాంతం పర్యవేక్షించారు. కళాకారులను సంస్థ ఘనంగా సత్కరించింది

## స్టార్ మా లో మరో సంచలనం

### "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2!



**హైదరాబాద్ :మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై ఈ షో మార్చి 29 న ప్రారంభం అవుతుంది. శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు స్టార్ మా ప్రేక్షకుల్ని అలరించబోతోం ది.పదహారు మంది సెలెబ్రిటీలు.. ఇద్దరు స్టార్ లీడర్స్.. ఒక ఎనర్జిటిక్ ప్రేజెంటర్.. ఒక సక్సెస్ ఫుల్ ఫార్మాట్.. గెలవాలనే పట్టుదల.. ఓటమి ని గెలుపుగా మలుచుకోవాలనే తపన.. ఒకే వేదికపైన ప్రేక్షకులకు వినోదం అందించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తే.. ? ఆ వేదిక పేరు, ఆ వేడుక పేరు "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్". ఇది స్టార్ మా అందించబోతున్న సరికొత్త షో. కిరాక్ బాయ్స్, కిలాడి గాళ్స్ హోరా హోరీగా పోటా పోటీగా తలపడబోతున్నారు. ఇది అమ్మాయిలకీ అబ్బాయిలకీ మధ్య ఇంటరెస్టింగ్ వైల్డ్ ఫైర్.. తగ్గేదేలే అని పోటీ పడుతున్న టీమ్స్ తో కొత్త వార్ "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2. సినిమా, టీవీ రంగాల్లో తమదైన ముద్ర వేసిన సెలెబ్రిటీలు ఈ షో లో రెండు టీమ్స్ గా ఓ ఆట ఆడబోతున్నారు. అటు అమ్మాయిలు, ఇటు అబ్బాయిలు ఛాలెంజెస్ తో ఒకరిని మించి మరొకరు సత్తా చూపించడానికి రెడీ అవుతున్నారు. గెలుపు కోసం ఎత్తులు, పై ఎత్తులతో ప్రేక్షకులను అలరించడానికి అన్ని అస్త్రాలు సమకూర్చుకుంటున్నారు. ఈ షో లో పాల్గొంటున్న ప్రతి కంటెస్టెంట్ ఒక్కో స్పెషల్ టాలెంట్ తో ఈ షో కి వస్తున్నారు. "ఎప్పటికీ.. నో కాంప్రమైజ్ " అనే యాటిట్యూడ్ తో ప్రతిఒక్కరు ఎదురు టీం తో తలపడబోతున్నారు. స్మాల్ స్క్రీన్ సంచలనం శ్రీముఖి ఎనర్జిటిక్ గా ఈ రెండు టీముల సమరాన్ని నడిపించబోతున్నారు. ఆర్టిస్టులను, సెలబ్రిటీలను డీల్ చేయడంలో ఎంతో అద్భుతమైన సమయస్ఫూర్తి తో వ్యవహరించే శ్రీముఖి 16 మంది కంటెస్టెంట్స్ ని, ఇద్దరు లీడర్స్ ని బాలన్స్ చేయబోతున్నారు. ఈ షో లో ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ "కిరాక్ బాయ్స్" తరఫున లీడ్ చేయబోతున్నారు. ప్రెజెంటర్ గా, నటిగా తనకంటూ ఒక ఇమేజ్ సంపాదించుకున్న అనసూయ "కిలాడి గాళ్స్"కి ప్రతినిధిగా వుంటున్నారు. ఒకసారి గెలిచిన ఆనందంలో, దాన్ని ఈ సారి కూడా రిపీట్ చేద్దాం అనుకుంటున్న "కిరాక్ బాయ్స్", ఫస్ట్ సీజన్ ఓడిపోయిన అవమానంతో ఈ సీజన్ ఎలాగైనా కొట్టాలి అనే పట్టుదలతో రగిలిపోతున్న "కిలాడి గాళ్స్" మధ్య పోటీ చాలా చాలా ఇంటరెస్టింగ్ గా వుండబోతోంది. కిరాక్ బాయ్స్ గా ఈ షో లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు – మానస్, కాస్కో నిఖిల్, బంచిక్ బబ్లూ, పృథ్వీ, శివ్, ఇమ్మాన్యుయేల్, దిలీప్, సాకేత్. కిలాడి గాళ్స్ గా పోటీ పడబోతున్నవారు – హమీదా, రోహిణి, తేజస్విని మడివాడ, సుష్మిత, లాస్య, శ్రీ సత్య, దేబ్ జానీ, ఐశ్వర్య. 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై చేయబోతున్న సందడి, సంబరం తో ఈ షో మార్చి 29 న ప్రారంభం అవుతుంది. శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు స్టార్ మాలో ప్రసారమవుతుంది.

## ఘనంగా హజ్రత్ గాలిబ్ షహీద్ దర్గా ఉరుసు మహోత్సవం




**ఇబ్రహీంపట్నం మార్చి 28(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఖిల్లా మీద వేంచేసిన ఉన్న హజరత్ గాలిబ్ షహీద్ బాబా దర్గా 437వ ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కొండపల్లి లోని ముజావర్ల ఇంటి నుండి మేళ తాళాలతో గుర్రం మీద ఊరేగింపు గా గంధం మహోత్సవం సాగింది. తెల్లవారుజామున ఖిల్లా మీద ఉన్న దర్గా వద్దకు చేరుకుంది. బాబా వారికి గంధం సమర్పించిన అనంతరం భక్తులకు గంధం పంపిణీ చేశారు. ఉరుసు మహోత్సవానికి వచ్చిన భక్తుల కొరకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## రెంటపల్లి నాగరాజు కు జోగి శుభాకాంక్షలు

**ఇబ్రహీంపట్నం మండల వైయస్సార్సీపీ అధ్యక్షుడిగా నియామకమైన రెంటపల్లి నాగరాజు (డాన్ )**



**ఇబ్రహీంపట్నం మార్చి 28(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల వైయస్సార్సీపీ అధ్యక్షుడిగా కొటికలపూడి గ్రామానికి చెందిన రెంటపల్లి నాగరాజు (డాన్ ) నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా మరియు పుష్పగుచ్చంతో జోగి నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని, గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం దిశగా పనిచేస్తూ కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారు జోగి రమేష్. తనకు ఈ అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కు, జోగి రమేష్ కు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నాగరాజు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ లో గణనీయమైన వృద్ధి దిశగా స్విగ్గీ బోల్ట్ సేవలు

**ఆహార పంపిణీలో అగ్రగామిగా స్విగ్గీ బోల్ట్**

**కాకినాడ: మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ మార్గదర్శిక అన్ డిమాండ్ సౌలభ్య వేదిక స్విగ్గీ యొక్క వినియోగదారుల ప్రత్యేకమైన బోల్ట్ సేవలు కాకినాడ లో గణనీయమైన వృద్ధిని సాధించినట్లుస్విగ్గీలోని ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిధార్థ్ భకూ తెలిపారు. స్విగ్గీ యొక్క శీఘ్ర ఆహార డెలివరీ సేవ బోల్ట్ కాకినాడ నగరంలో పెద్ద ఎత్తున వృద్ధిని నమోదు చేసిందన్నారు. నగరంలోని ప్రజలు ఆహార పంపిణీకి సంబంధించి నెల నెలకు ఆర్డర్ వృద్ధిని 27 శాతం బోల్ట్ సాధించిందన్నారు. ఫుడీస్ అల్పాహారం, భోజనం, స్నాక్స్, డిన్నర్, అర్ధరాత్రి కాటుతో విస్తరించి ఉన్న 3,000 కి పైగా వస్తువుల నుండి ఎంచుకోవచ్చు అన్నారు. బోల్ట్ బై స్విగ్గీ 10 నిమిషాల్లో పంపిణీ చేసిన తాజా ఆహారాన్ని వాగ్దానం చేస్తుందని, ఇప్పటికే 50 శాతం కాకినాడ రెస్టారెంట్లు ఇప్పటికే బోల్ట్ లో భాగస్వామ్యం అయ్యాయన్నారు. అల్పాహారం, భోజనం, స్నాక్స్, విందు అర్ధరాత్రి కూడా అగ్ర వేగంతో పంపిణీ చేయబడిన అనేక వస్తువుల నుండి ఆహార పదార్థాలు ఎంచుకోవచ్చునని చెప్పారు. ముఖ్యంగా భోజన ఆర్డర్లు మొత్తం బోల్ట్ ఆర్డర్‌లలో 39 శాతం, తరువాత విందు 33 శాతం వద్ద ఉంటుందన్నారు. స్విగ్గీ యొక్క బోల్ట్ కేవలం వేగం గురించి మాత్రమే కాకుండా, రెస్టారెంట్లు ఆప్టిమైజ్ చేసిన వర్క్‌ఫ్లోలు, తగ్గిన వేచి ఉన్న సమయాలు పునరావృత ఆర్డర్‌లలో పెరుగుదలను చూస్తున్నాయని చెప్పారు. ప్రఖ్యాత స్థానిక బ్రాండ్లు యాతి రెస్టారెంట్ మరియు శ్రీనివాసా ప్యూర్ వెజ్ బోల్ట్‌ను ప్రభావితం చేస్తున్నాయని, వారి రోజువారీ ఆర్డర్‌లలో వేగంగా స్కేల్-అప్‌ను చూశాయన్నారు. బోల్ట్‌ను క్లిష్టమైన రెవెన్యూ డ్రైవర్‌గా బలోపేతం చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రాచుర్యం పొందిన బిర్యానీ అయినా లేదా ప్రసిద్ధ చేప పులుసు అయినా, తాము కాకినాడ నగరంలోని వినియోగదారులకు ప్రియమైన వంటలను మరింత అందుబాటులో ఉన్నామనీ చెప్పారు. స్విగ్గీ చేత బోల్ట్‌తో అనుభవం గురించి, కాకినాడా, యాతి రెస్టారెంట్ అయిన శ్రీధర్ గాడ్డే, శ్రీ శ్రీనివాస ప్యూర్ వెజ్ రెస్టారెంట్ హెడ్ రాజశేఖర్ చుండ్రూ స్విగ్గీ చేత బోల్ట్ భాగస్వామ్యం చేయడం, వారి 10 నిమిషాల డెలివరీ ఫీచర్‌తో. తక్కువ సమయంలో తాము ఆర్డర్‌లలో గొప్ప వృద్ధిని చూశామని చెప్పారు.

## ఉపవాస ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**ఆగిరిపల్లి, మార్చి 28, (వార్త ప్రభ )** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు శుక్రవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ద్రాక్షపండ్లు, జిలేబి, సమోసా, ఖర్జూరాలు అందజేశారు. స్థానిక జామియా మసీదు, మక్కా మసీదులలో సుమారు 500 మంది ఉపవాస దీక్ష దారులకు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాదల సత్య కుమార్, కాజా కిషోర్ కుమార్, ముల్లంగి శ్రావణ్ కుమార్ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం ( గ్రా) జాతీయ ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సురేష్ కుమార్, గ్రా జిల్లా చైర్మన్ నంజం రామకృష్ణ, పలగాని వెంకట కోటేశ్వరరావు ( పివిఆర్ ఎంటర్ప్రైజెస్), వంగా రవి కుమార్ లు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏసీబీ వలలో కాకినాడ జిల్లా రిజిస్ట్రార్




**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** ఫర్మ్ రిజిస్ట్రేషన్ అంశంలో ఓవ్యక్తి నుండి లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కె.ఆనందరావు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రయివేటు వ్యక్తి వి.జగదీష్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.తుని పట్టణంలో ఓ గ్యాస్ ఏజెన్సీ తన భార్య పేరున ఉన్నదని,తన పేరు కూడా ఫర్మ్ రిజిస్ట్రేషన్ ద్వారా చేర్చాలని రాయి రమేష్ అనే వ్యక్తి కోరాడు.మొదట ఈ అభ్యర్ధనను వివిధ కారణాలతో తిరస్కరించిన జిల్లా రిజిస్ట్రార్ తర్వాత మరోవ్యక్తి ప్రమేయంతో రిజిస్ట్రార్ కు లక్ష రూపాయలు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డికి రూ.25వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనితో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా నిఘా పెట్టి శుక్రవారం ఉదయం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం సొమ్ము తీసుకుంటుండగా రెడ్ హ్యాండడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు. జిల్లా రిజిస్ట్రార్ లంచం సొమ్ము తీసుకుని శనివారం నుంచి 15రోజులు సెలవుపై వెళ్లనున్నట్లు సమాచారం.ఇంతలోనే ఇలా పట్టుబడడం గమనార్హం.

## హెూమ్ చిన్నారులకు చిరు కానుక : గవర్నర్ వనుం శ్రీనివాసరావు



**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** కాకినాడ డ్రైవర్స్ కాలనీ నందు గల రెయిన్బో చిల్డ్రన్స్ హెూం నందు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు బాలా త్రిపుర సుందరి అధ్యక్షతన సుందరి మిత్రులు సాయి,తేజల కుమారుడు భవిత్ జన్మదినం సందర్భంగా చిల్డ్రన్స్ హెూంలో పిల్లల దుస్తులు వస్తువులు పెట్టుకొనుటకు 2 ఐరెన్ రాక్ లు బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల అవసరాలకి ఉపయోగపడే రాక్స్ హెూమ్ కి ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ఇంత చక్కని కార్యక్రమం నిర్వహించిన క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సమాజంలో మనవంతు బాధ్యతగా ఇటువంటి సేవాకార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మనసుకు ప్రశాంతత చేకూరుతుందని ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకుని సేవాకార్యక్రమాలు చేయాలని కోరారు ఇంతటి చక్కటి కార్యక్రమంలో తనను భాగస్వామిని చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం చిన్నారుల మధ్య భవిత్ కేక్ కట్ చేసి పిల్లలకు కేకు, స్నాక్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. సి అలై దుర్గా సుభద్ర, డి. సి. ఎస్. కిరణ్ కుమార్,ఎం. గణేష్,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు



**విస్సన్నపేట,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో మసీదు ప్రాంగణంలో ఇఫ్తార్ విందు నిర్వ హించినట్లు మసీదు కమిటీ అధ్యక్షులు బాజీ బాబా మీడియా సమావే శంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారు లు రాజకీయ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారని చెప్పారు.

## ఘంటసాల ఎఎంసి చైర్మన్ గా తోట కనకదుర్గ



**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 28 (వార్తాప్రభ) :** ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చల్లపల్లికి చెందిన జనసేన మహిళా నేత తోట కనకదుర్గ నియామకం అయ్యారు. ప్రస్తుతం జనసేన పార్టీ చల్లపల్లి మండలం ప్రధాన కార్యదర్శిగా ,చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ లో డైరెక్టర్ గాను , సాగునీటి సంఘ సభ్యురాలిగా కనకదుర్గ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, ఎంపి వి.బాలసౌరి , పార్టీ పెద్దలకు, కూటమి ప్రభుత్వానికి, కూటమి శ్రేణులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా తిరుపతమ్మ అమ్మ వారి పల్లకి సేవ...



**పెనుగంచిప్రోలు,మార్చి 28 (వార్తాప్రభ) :** శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారికి పల్లకి సేవ శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది, పల్లకి సేవలో భక్తులు ఆలయ అధికారులు. అర్చకులు. పాల్గొని పల్లకి సేవను విజయవంతం చేయడమైనది.

## హెూమియోపతి కళాశాలకు పూర్వ వైభవం -ఎమ్మెల్యే రాము

● కళాశాలలో సమస్యలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకోచ్చిన.. విద్యార్థి సంఘాల నాయకులు..



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** దేశంలోనే విశిష్టత కలిగిన డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలోని సమస్యలను విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో తరగతులకు హాజరు కావలసి వస్తుందంటూ ఎమ్మెల్యే వద్ద విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోగులకు మౌలిక వసతులు కూడా కల్పించే పరిస్థితి లేకపోవడంతో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు చేయించుకునేందుకు ఆసుపత్రికి వచ్చి రోగులకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ పనులు త్వరగతిన ప్రారంభం అయ్యేలా కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కళాశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెూమియోపతి కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సోదరుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

● ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి.. ● రంజాన్ మాస ప్రార్థనల్లో పాల్గొన్న రావి.. ఆత్మీయ సత్కారం చేసిన మైనార్టీ నేత సయ్యద్ జబీన్, ముస్లిం పెద్దలు..



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని మైనార్టీ సోదరుల సంక్షేమం మరియు అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. బంటుమిల్లి రోడ్డులోని మియాఖాన్ మసీదులో గురువారం సాయంత్రం జరిగిన రంజాన్ మాస ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ అల్పాహారంలో పాల్గొన్న వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకున్నారు. ముందుగా తమ సాంప్రదాయం ప్రకారం రావి వెంకటేశ్వరరావును మైనార్టీ నేత సయ్యద్ జబీన్, మైనార్టీ పెద్దలు సత్కరించారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన రంజాన్ ప్రార్థనలు మరియు ఇఫ్తార్ లో పాల్గొనడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. 30 రోజులపాటు అత్యంత కఠోర దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులతో పాటుగా ప్రతి ఒక్కరికి రావి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో మైనార్టీ సోదరులకు అండగా ఉంటూ వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని రావి అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, మైనార్టీ నాయకులు జానీ షరీఫ్, షేక్ ఇబ్రహీం, అబ్దుల్ మున్వర్, మహమ్మద్ రఫీ, షేక్ సర్కార్, సయ్యద్ గఫార్, మసీదు కమిటీ అధ్యక్షుడు వలి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ముళ్ళపూడి రమేష్ చౌదరి, గోవాడ శివ, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్ పై శ్రీసిటీలో అవగాహన సమావేశం







**తిరుపతి,మార్చి 28 (వార్తాప్రభ) :** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర పరోక్ష పన్నుల, సుంకాల మండలి (సి.బి.ఐ.సి.), భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ), మరియూ శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్ పై అవగాహన సమావేశం శ్రీసిటీలో శుక్రవారం జరిగింది. పి. ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్ మరియూ కస్టమ్స్, విశాఖపట్నం జోన్, నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పరిశ్రమలకు తాజా పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఆనంద్ కుమార్ను సాదరంగా ఆహ్వానించిన శ్రీసిటీ కార్య నిర్వాహక సంచాలకులు డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆయనతో తనకున్న దీర్ఘకాలిక పరిచయాన్ని గుర్తుచేసుకున్నారు. పారిశ్రామిక వర్గాలకు అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో శ్రీసిటీ లో ఈ సమావేశం నిర్వహిస్తున్నందుకు, ఆయనకు మరియు సి.బి.ఐ.సి. అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పారిశ్రామిక సంస్థలు, ముఖ్యంగా విదేశీ సంస్థలు విధాన మార్పులకు సులభంగా అనుగుణం చెందేందుకు ఇలాంటి పరస్పర చర్చలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పి. ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్ మరియూ కస్టమ్స్, విశాఖపట్నం జోన్, నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పరిశ్రమలకు తాజా పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.తయారీ పరిశ్రమలు, సేవలందించే సంస్థల ఆడిటింగ్ విధానాలు, అలాగే ఆధునిక సాంకేతికతల వినియోగం ద్వారా సమర్థత పెంపు వంటి పలు అంశాలపై శ్రీ ఆనంద్ కుమార్ ప్రసంగించారు. ప్రభుత్వం జీఎస్టీని సరళతరం చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, 'ఒక దేశం, ఒక పన్ను' విధానం వల్ల పన్ను చెల్లింపుదారుల సంఖ్య 70 లక్షల నుంచి 140 లక్షలకు పెరిగిందని, మధ్యస్థ పన్ను రేటు 14.5% నుండి 11.5%కి తగ్గిందని, దీని ఫలితంగా ఆర్థిక వృద్ధి వేగంగా కొనసాగుతోందని తెలిపారు. పరిశ్రమల అభ్యంతరాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చురుకైన విధానాన్ని అవలంబిస్తుందని, అభిప్రాయ సేకరణ యంత్రాంగం, ప్రత్యేక సహాయ బృందాలతో అనుసంధానాన్ని మెరుగుపరిచే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు కీలకంగా మారుతుందని, వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించడానికి ప్రాముఖ్యత సంతరించుకుంటుందని స్పష్టం చేశారు. పన్ను చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేయడంతో పాటు, పన్ను చెల్లింపుదారుల సంఖ్యను పెంచే లక్ష్యంతో తమ విభాగం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆర్. ఏ. మాలతి, అసిస్టెంట్ కమిషనర్, ప్రస్తుత బడ్జెట్లలో వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, అంతర్గత జలమార్గాలు, సాగర్మాలా, ప్రధాన్ మంత్రి గతి శక్తి, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్,, పరిశోధన %ఢ% అభివృద్ధి, స్టార్టప్లు, వ్యవసాయం మరియు ఇతర రంగాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను వివరించారు.శ్రీసిటీ పరిశ్రమలకు అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం, పరస్పర విజ్ఞాన మార్పిడి ద్వారా అనుసరణ సులభతరంగా చేయడం లక్ష్యంగా సమావేశం సాగింది. వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఈ సమావేశంలో జీఎస్టీ ఆడిట్లు, అనుసరణ విధానాలు, కొత్త నియంత్రణా అవసరాలు వంటి అంశాలపై విలువైన సమాచారం పొందారు. అలాగే, పన్నుల అమలులో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వ అధికారులతో చర్చించే అవకాశం ఈ కార్యక్రమం అందించింది. సదస్సుకు హాజరైన వారు, సి.బి.ఐ.సి అధికారులను ప్రశంసిస్తూ, పారదర్శకమైన మరియూ సమర్థవంతమైన పన్ను వ్యవస్థ కొనసాగింపునకు వారు అందిస్తున్న సహకారానికి, శ్రీసిటీ పరిశ్రమల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతమైన గుడివాడ జాబ్ మేళా..

● మొత్తం 56 మంది హాజరు కాగా, 38 మంది ఉద్యోగాలకు ఎంపిక, మరో 5 మందికి అర్హత..





**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను శుక్రవారం గుడివాడ లోని కె.బి.ఆర్. ప్రభుత్వ ఐటిఐ కళాశాల" నందు "జాబ్ మేళా" నిర్వహించినట్లు ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు గారు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ గౌరీ మణి లు సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, పేటిఎమ్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. మొత్తంగా 56 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 38 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మరొక 5 మంది తదుపరి ఇంటర్వ్యూలకు అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ గౌరీ మణి, ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నియామకాధికారి తుర్లపాటి మధు, కళాశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ట్రైనింగ్ ఆఫీసర్స్ ఆనంద వేణుగోపాల్, జయరామ్ గారు నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పి. శేషు బాబు, ఎన్. నాగాంజనేయులు, ఎ.వినయ్ కాంత్, కళాశాల సిబ్బంది మరియు హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ : డాక్టర్ ఉమర్ ఆలీషా




**పిఠాపురం,మార్చి 28 (వార్తాప్రభ) :** మానవ సేవే మాధవ సేవ అని, సమా జంలో ప్రతిఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ అండగా నిలవాలని శ్రీవిశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మొహిద్దీన్ బాద్షా మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం పిఠాపురంలో పేదలకు బియ్యం, చీరలు పంపిణీ చేశారు. పట్టణంలోని సుమార 130 మంది పేదలకు ఉమర్ ఆలీషా బియ్యం, చీరలు అందజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకే కాకుండా పేదలందరికీ సహాయ సహకారాలు అందించడం వల్ల భగవం తుడి కృపకు పాత్రులవుతారని అన్నారు. కార్యక్ర మంలో అహ్మద్ ఆలీషా, కబీర్ షా, హుస్సేన్ షా, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసుల్లో బాధితుల పేర్లు గోప్యంగా..

● 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** పోక్సో కేసుల్లో బాధితుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయనీ, వారినీ ఎవరికి చూపించ కుండా విచారణ చేయబడుతుందని పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు తెలియజేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ వారీ ఆధ్వర్యంలో స్థానిక ఏ.కె.టి.పి. మునిసిపల్ గర్ల్స్ హై స్కూలు నందు పోక్సో యాక్టు మీద ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం గారు బాలికలనుద్దేశించి మాట్లాడుతూ బాలికల మీద ఏమైనా అఘాయిత్యాలు జరిగినప్పుడు ముందుగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోర్టులో కేసులు అవుతాయిని భయపడరాదని తెలిపారు. ఇటువంటి కేసులల్లో బాధితుల పేర్లు గోప్యంగా ఉంచబడతాయని, వారిని ఎవరికీ చూపించకుండా విచారణ చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై జాస్మిన్, స్కూలు ఇంచార్జి హెడ్మాస్టారు ఉషారాణి, ప్యానల్ లాయర్లు మరియు పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోజువారీ ఆశీలు వసూలుకు వేలం..

-కమీషనరు శ్రీనివాసరావు



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ పరిధిలో పండ్లు, కూరగాయల రోజువారి మార్కెట్ ఆశీలు వసూళ్లకు వేలం పాట నిర్వహించగా రూ.14.19 లక్షలకు పంచకర్ల అమర్ కుమార్ సొంతం చేసుకున్నట్లు పురపాలక కమిషనర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పురపాలక కార్యాలయంలో గురు వారం వేలం పాటలు నిర్వహిం చారు. మాంసం, చేపల మార్కెట్, గొర్రెలు, మేకలు, పశువుల కబేళాలకు, పండ్లు, కూర గాయల వ్యాపారాలకు ఆశీలు వేలం నిర్వహించగా కేవలం పండ్లు, కూరగాయల వ్యాపారాలకే ముగ్గురు వేలం పాటలకు వచ్చారన్నారు. గతంలో కన్నా అధి కంగా ఆదాయం వచ్చిందన్నారు. మిగతావి ఈ నెల 29వ తేదీ 11 గంటలకు నిర్వహిస్తామన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం..

-వ్యవసాయ సహయ సంచాలకులు రమాదేవి




**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** గురువారం గుడివాడ రూరల్ మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో అగ్రికల్చర్, హార్టికల్చరల్, డిఆర్డిఏ మరియు ఏపిసిఎన్ఎఫ్ వారితో మండల స్థాయి సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ఇకపై గ్రామ స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అలాగే సార్వత్రిక సూత్రాల గురించి మరియు ప్రకృతి వ్యవసాయం విధానాల పై గుడివాడ మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు, ప్రకృతి వ్యవసాయం అమలు అవుతున్న లింగవరం, వలివర్తిపాడు, చౌటపల్లి, సిద్ధాంతం, పర్నాస గ్రామాల విఓఏ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బోలెం అనంతలక్ష్మీ, ఏఈఓ వి.అనిత, డి. ప్రదీప్, సాయి.వి, ఎన్ఈఏ ఏపీసిఎన్ఎఫ్ జి. గంగ రాజు, ఎం.టి. జి. లక్ష్మీ, ఎల్1 రిబికా, సి.హెచ్ లక్ష్మి, విఏఏ లు, విఓఏ లు, ఆదర్శ రైతు జె. పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సహకారంతో విస్తృత అభివృద్ధి. సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు



**చల్లపల్లి,మార్చి 28 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ సహకారంతో విస్తృత అభివృద్ధి సాధిస్తున్నట్లు మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం మంగళాపురంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నియోజకవర్గానికి మంజూరైన నిధుల నుంచి మంగళాపురం గ్రామానికి రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. తద్వారా గ్రామంలో నూతనంగా తొమ్మిది సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తమ ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.9.70 లక్షలు కేటాయించగా రెండు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర వెంకటేశ్వరరావు, పంచాయతీ ఇంచార్జి ఈఓ పీవీ మాధవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, ఆకులమన్నాడు
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 28-03-2025

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, ఆకులమన్నాడు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:29-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తుల సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 3) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఇద్దరు వ్యక్తుల సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- కె.రాజశేఖర్
కార్యదర్శి
ఆకులమన్నాడు గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం, గురిజేపల్లి
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 28-03-2025

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, గురిజేపల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:29-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- కె.రాజశేఖర్
కార్యదర్శి
గురిజేపల్లి గ్రామ పంచాయితీ

# బుడమేరు ముంపు వల్ల నష్టం వాటిల్లినప్పటికీ...

- కృష్ణా మిల్క్ యూనియన్ బోనస్ మంజూరు.... • హర్షం వ్యక్తం చేసిన పాల సంఘాల అధ్యక్షులు.



**పెడన,మార్చి 28 (వార్తాప్రభ) :** రైతు పక్షపాతిగా పేరుగాంచిన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బాసటగా నిలిచేందుకు 2024-2025 సంవత్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్ గా డిసెంబర్ 2024 %-% మార్చి 2025 మాసములకు గాను ఏప్రిల్ మాసములో 18 కోట్లు రూపాయలు ఇచ్చుటకు పాలక వర్గము నిర్ణయము తీసుకొని ప్రకటించడం పట్ల మండల పరిధిలోని వివిధ పాల సంఘాల అధ్యక్షులు శుక్రవారం హర్షం వ్యక్తం చేసారు.కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వారి పాలకవర్గ సభ్యులకు మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు కు మండల పరిధిలోని పలు సంఘాల అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలోని కట్లపల్లి సంఘ నందు సంఘ అధ్యక్షలు ముక్కు వీర వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయటం జరిగినది. వారు మాట్లాడుతూ కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో డైరీ మరింత అభివృద్ధి పథంలో నడుస్తున్నది అని డాక్టర్ వర్గీస్ కురియన్ మార్గ నిర్దేశాలకు అనుగుణముగా పని చేస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని కురియన్ వినియోగదారుని నుండి ఆర్జించిన ప్రతి రూపాయి లో 75శాతం రైతు కు చేరినప్పుడే సహకార స్ఫూర్తి కి సార్ధకం అని తెల్పగా కృష్ణా మిల్క్ యూనియన్ వినియోగదారుని నుండి ఆర్జించిన ప్రతి రూపాయి 85% పాడి రైతులకు అందజేస్తున్న ఏకైక సంస్థ అని తెలిపారు. బుడమేరు వరద ముంపు సమయంలో 42 రోజులు విజయవాడ ఫ్యాక్టరీ మూతబడి 24 కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ రెండు రూపాయలు లీటర్ కు పాల రేటు పెంచటం క్రమం తప్పకుండా బోనస్ ఇస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాలకవర్గం కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు 2024-2025 సంవత్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్ గా 18 కోట్లు రూపాయలను సమితి ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భముగా చైర్మన్ చలసాని ఆంజనేయులు వివిధ సంఘ అధ్యక్షులు అయినటువంటి రామానుజవత్తర్లపల్లి మడక నందమూరు, బల్లిపర్రు నడుపూరు కుడూరు సంఘాల అధ్యక్షులు మోతూకూరి వెంకటేశ్వరరావు నెక్కంటి వెంకట సుబ్బారావు సమ్మెట శివాజీ ఆత్మూరి రత్నమోహన్ రావు గల్ కాగిత వెంకట్రావు ధన్యవాదములు తెలియజేయడమైనది అందరి సమిష్టి కృషి తో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఈ సందర్బంగా సంఘం అధ్యక్షులు తెలిపారు.బోనస్ ప్రకటించినందుకు చైర్మన్ మరొక్కసారి రైతుల అందరి తరపున సంఘ అధ్యక్షులు హర్షాతిరేఖములు తెలియజేయడమేనది.

# కోడూరు లో పాడి రైతులకు బోనస్ పంపిణీ



**జి.కొండూరు,మార్చి 28 (వార్తాప్రభ) :** మండలంలోని కోడూరు గ్రామంలో పాడి రైతులకు బోనస్ పంపిణీ చేసినట్లు గుడిపూడి సాంబశివరావు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2024-2025 సంవత్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్ గా (డిసెంబర్ 2024%-%మార్చి 2025) 4 మాసములకు ఏప్రిల్ మాసములో 18 కోట్లు రూపాయలు ఇచ్చేందుకు కృష్ణా మిల్క్ యూనియన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరములో రూ. 50 కోట్లు బోనస్ ను మూడు విడతలు గా పాడి రైతులకు పంపిణీ చేయడం, పాలసేకరణ ధర మరియు బోనస్ తో కలిపి సమితి పాడి రైతులకు కిలో ఫ్యాట్ కు రూ.902 లు కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లిస్తుందని దేశంలోనే ఇది అత్యధిక ధర అన్నారు.పాడి రైతు సంక్షేమ మరియు పశు సంక్షేమము క్రింద గత ఆర్థిక సంవత్సరం లో సుమారుగా రూ.18 కోట్లు ఖర్చు చేసి, నాణ్యమైన పశు వైద్యం, సబ్సిడీ పై పశు దాణా, పాల ఉత్పత్తి ని మరింత పెంచే దిశగా, మేలు జాతి వీర్యం ను రూ. 3 కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ పై పాడి రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో పంపిణి చేసినందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.బుడమేరు వరద ముంపు సమయంలో 42 రోజులు విజయవాడ ఫ్యాక్టరీ మూతబడి రూ.24 కోట్ల మేర నష్టం వాటిల్లినప్పటికీ, ముందు చూపుతో నిర్మించిన కామదేను ఫ్యాక్టరీ, పాడి రైతులు, సమితి సిబ్బంది, వినియోగదారుల సహకారంతో రోజువారీ నిర్వహణలో ఎటువంటి ఆటంకం లేకుండా సమితి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం జరిగిందన్నారు.డాక్టర్ వర్గీస్ కురియన్ మార్గ నిర్దేశాలకు అనుగుణంగా పని చేస్తూ కృష్ణా మిల్క్ యూనియన్ రథసారధిగా నిలిచారన్నారు.వినియోగదారుని నుంచి ఆర్జించిన ప్రతి రూపాయిలో 75శాతం రైతు కు చేరినప్పుడే సహకార స్ఫూర్తి కి సార్థకం అని కురియన్ అంటారని తెలిపారు.వినియోగదారుని నుంచి ఆర్జించిన ప్రతి రూపాయి 85 శాతం పాడి రైతులకు అందజేసే ఏకైక సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అన్నారు.కృష్ణా మిల్క్ యూనియన్ భవిష్యత్తు లో కొత్త మార్కెట్ విస్తరణ, నూతన ఉత్పత్తుల ఆవిష్కరణలతో మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కి మరింత కృషి చేసే విధంగా పనిచేస్తుందన్నారు. 2025 -26 ఆర్థిక సంవత్సరంలో రూ.1350 కోట్లు టర్నోవర్ లక్ష్యముతో సమితిని ముందుకు నడుపుతున్న సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు కి,పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణ పై అవగాహన కార్యక్రమం...

- ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరు...



**చంద్రగిరి,మార్చి 28 (వార్తాప్రభ) :** చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో క్లస్టర్ ఏరియా నందు పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు అవగాహన కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, కూటమి నాయకులు ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం చేతికి అందించి ఘనస్వాగతం పలికారు. పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు అవగాహన కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పశువులతో అధిక పాల ఉత్పత్తితో అధిక ఆదాయం లభిస్తుందని పశువులకు ఏదైనా సమస్యలు ఉంటే ప్రతిరోజు వాటిని పరీక్షలు చేసి ఉచిత టీకాలు, మెరుగైన కృత్రిమ గర్భధారణ సేవలు సబ్సిడీ పై మేత, ఆహార పదార్థాల పంపిణీలతో పాటు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని పశు సంవర్ధక శాఖ అధికారులు పాడి రైతులకు పథకంపై వివరణ ఇచ్చారు. రైతులు ఈ పథకాలను మరింత ఉపయోగించుకుని, పాల ఉత్పత్తి పెంచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి, పాల ఉత్పత్తి పెంపుకు పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణ (బ్రీడింగ్) పథకం ఎంతో కీలకమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. స్థానికంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ఈ పథకాలను రైతులు సమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తిని మెరుగుపరిచే ఈ పథకంతో రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని ఆయన అన్నారు. రంగంపేట నుంచి భీమవరం వరకు 103 గోకులం షెడ్లు ఏర్పాటుకు 2 కోట్ల 26 లక్షలు శాంక్షన్ చేసినట్లు, 55 ఆవుల లోన్లకు గాను 75 లక్షలు శాంక్షన్ చేసినట్లు, పశువులకు వాటర్ స్టోరేజ్ కొరకు తొట్టెలు 22 లక్షల 50 వేల రూపాయలతో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు, పశు బీమా పథకం ద్వారా 1,124 పశువులకు 3 కోట్ల 37 లక్షల 20 వేల రూపాయలతో పశు నష్ట బీమా పథకం ద్వారా పశువులకు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, రైతులకు ఉచితంగా లభించే పశు వైద్య సేవలు, కృత్రిమ గర్భధారణ, పోషకాహార పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎంఆర్ఓ, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగలి



**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలను సంప్రదాయ బద్దంగా,ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరు షాన్ మోహన్.. వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 30వ తేదీన ఉగాది వేడుకలను కాకినాడ పట్టణంలోని సూర్యకళా మందిరంలో నిర్వహిస్తు న్నామన్నారు. తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.మామిడి తోరణాలు,అరటి చెట్లతో అలంకరణలు చేయాలని సూచించారు. ఉగాది పంచాంగ శ్రవణం,వేదాశీర్వచనం, ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాట్లను దేవాదాయశాఖ నిర్వహించాలని ఆదేశించారు.వేదిక అలంకరణ బాధ్యతలను ఉద్యాన శాఖకు, వేదికపై బ్యాంకు డ్రాప్ ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను సమాచార పౌరసంబంధాల శాఖ నిర్వహించాలన్నారు. అతిధులకు ఆహ్వానం, ఇతర ప్రోటోకాల్ బాధ్యతలను కాకినాడ ఆర్డీవో చూడాలని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా సమిష్టిగా నిర్వహించి, ఉగాది వేడుకలను కాకినాడ జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు షాన్ మోహన్ కోరారు. సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున,మెప్మా పీడీ బి.ప్రియంవద, హార్టికల్చర్ ఏడీ మల్లికార్జున, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కేటీ.సుధాకర్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి సుబ్బారావు , కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలని కాకినాడలో కొవ్వొత్తిలతో శాంతి ర్యాలీ

- సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించండి • క్రైస్తవులపై దాడులు ఆపండి • సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు • క్రైస్తవ సమాజం శాంతిని కోరుకుంటుంది క్రైస్తవ సంఘాల బోధకుల వెల్లడి...



**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** క్రైస్తవ బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవ సంఘాలు, ఏఐటియుసి ఏఐఎస్ఎఫ్, ఏపీ మహిళా సమైక్య ప్రజా సంఘాలు, ఆధ్వర్యంలో ఎస్ అచ్యుత పురం, అంబేద్కర్ జంక్షన్ గాంధీనగర్ జెఎన్టియు మూడు ప్రాంతాల్లో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై గత మూడు రోజులగా ఉమ్మడి రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయని పాస్టర్ కుటుంబీకులకు కు అనేక అనుమానాలు ఈ మృతిపై ఉన్నాయని ఈ అనుమానాలను నివృత్తి చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని దీనిపై ముఖ్యమంత్రి గారు స్పందించి హైకోర్టు సిట్టింగ్ న్యాయ విచారణ జరిపించాలని మధు కోరారు లేనిపక్షంలో దీనిపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శాంతియుతంగా ర్యాలీలు చేస్తామని ఆయన కోరారు క్రైస్తవ బోధకులు పాస్టర్ కె డి వి ప్రసాద్ , ప్రేమ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం శాంతి సమాజాన్ని కోరుకుంటుందని అలాంటి క్రైస్తవ బోధకుడు మృతిపై అనుమానాలు రావడం దురదృష్టకరమన్నారు క్రైస్తవులపై దాడులు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు .మనిషిని ప్రేమించడం మానవత్వం గల వ్యక్తి ఇలాంటివి ప్రవీణ్ చూసే నేర్చుకోవాలని ఆయన కోరారు

# పెనుమల్లి హైస్కూలుకు పరికరాలు అందజేత



**పెడన,మార్చి 28 (వార్తాప్రభ) :** పెనుమల్లి జడ్పీహైస్కూల్ నందు స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో దక్కన్ ఫైన్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సహకారంతో స్కూల్ కి కావలసిన 50 కుర్చీలు ఒక కంప్యూటర్ సెట్ ఒక టేబుల్ రెండు చైర్స్ లక్షా 59500 విలువగల వస్తువులను స్కూల్ కి విరాళంగా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమానికి కంపెనీ ప్రతినిధులు గణపతి రాజు రాంబాబు జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టీడీపీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ గ్రామ సర్పంచ్ గరికపాటి వెంకట రామానాయుడు నాయుడు బంటుమిల్లి మండల నాయకులు కూనప రెడ్డి వీరబాబు నీటి సంఘం అధ్యక్షులు ఆత్మూరి దేవ వెంకట రామారావు మురాల ఫణి . స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ కాట్రగడ్డ నాగరాజు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు స్కూలు టీచర్స్ రాంబాబు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే స్కూలుకి కావలసిన సౌకర్యాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# విజయా డైరీ 2024-2025 సంవత్సరానికి 18 కోట్లు బోనస్ ప్రకటన హర్షణీయం



**హనుమాన్ జంక్షన్,మార్చి 28 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులు సుభిక్షంగా ఉన్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు, కృష్ణా మిల్క్ యూనియన్ రైతులకు 2024- 2025 సంవత్సరానికి 3 వ విడత 18 కోట్లు రూపాయలు బోనస్ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం సాయాంత్రం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ లోని సొసైటీ అధ్యక్షులు సమావేశమై చైర్మన్ చలసాని ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు, మూడవ విడత 18 కోట్లు బోనస్ ప్రకటించటం మామూలు విషయం కాదని ఆరుగొలను సొసైటీ అధ్యక్షులు వీరం రాంబాబు అన్నారు, బుడమేరు వరదలకు విజయా డైరీ పరిస్థితి అస్తవ్యస్తమైనప్పటికి పాడి రైతులకోసం చైర్మన్ చలసాని అహర్నిశలు కృషి చేశారని ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి సొసైటీ అధ్యక్షులు కసుకుర్తి నిరంజనరావు, పల్లెర్లమూడి సొసైటీ అధ్యక్షులు పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, బాపులపాడు సొసైటీ అధ్యక్షులు కొల్లి వెంకట్రావు, ఆర్ ఎస్. పురం సొసైటీ అధ్యక్షులు ఎనికెపల్లి వెంకట నారాయణ, మీర్జాపురం సొసైటీ అధ్యక్షులు పామర్తి సత్యన్నారాయణ, కోడూరుపాడు సొసైటీ అధ్యక్షులు కళ్ళే వెంకటేశ్వరరావు చైర్మన్ చలసానికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు,

# వేణుగోపాలస్వామి ఆలయంలో పంచాంగం శ్రవణం



**పిఠాపురం,మార్చి 28 (వార్తాప్రభ) :** శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి స్వామి వారి దేవస్థానం నందు ఈ నెల 30న ఆదివారం ఉగాది సంధర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృతాల తో అభిషేకం అనంతరం విశేష సహస్ర నామ పూజ జరుగుతుంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఇంద్రగంటి గోపాలకృష్ణ శర్మ గారిచే పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు ఈ కార్యక్రమం అనంతరం వేద పండితులచే వేద స్వస్తి నిర్వహిస్తారు భక్తులకి పంచాంగములు విశినికర్రలు తీర్థ ప్రసాదాలు అందచేస్తారు భక్తులు అధికంగా పాల్గొని పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని తిలకించి తరించాలని కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములు అర్చకులు పి.విజయజనార్ధనా చార్యులు ఆలయ సేవాసమితి ప్రెసిడెంట్ చెరుకుపల్లి శ్రీనివాసు తెలిపారు.

# తానా సభలకు మంత్రి పార్థసారధి కి ఆహ్వానం



**విజయవాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** అమెరికా లోని డెట్రాయిట్‌లో జులై 3 4 5 తేదీలలో జరిగే తానా మహాసభలకు హాజరు కావలసిందిగా రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కోలుసు పార్థసారధి మహాసభల ఆహ్వాన కమిటీ ఆహ్వానపత్రాన్ని అందించింది.శుక్రవారం ఆహ్వాన కమిటీ సభ్యులు పాతూరి.నాగభూషణం, జయరాం కోమటి, శ్రీనివాస్ చందు తదితరులు విజయవాడలోని మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో మంత్రి గారిని కలిసి మహాసభలకు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.మహాసభలు ఘనంగా జరగాలని,ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి ప్రయత్నం చేస్తానని మంత్రి కమిటీ సభ్యులకు తెలియ చేసారు.

# రోగులకు పౌష్టిక ఆహారం అందజేసిన చైర్మన్ నాగేశ్వరరావు




**నందిగామ,మార్చి 28 (వార్తాప్రభ) :** లింకు హార్ట్ సెంటర్ నందు పి ఎల్ హెచ్ ఐ వి పేషెంట్స్ కు ప్రతినెల 40 మందికి పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని హాస్పటల్ చైర్మన్ వేపురి నాగేశ్వరావు ప్రారంభించారు.పేషంట్స్ ప్రతినెలా నందిగామ ఏరియా హాస్పిటల్ నందు మందులు తీసుకుంటారు. వారు పౌష్టికాహార లోపంతో ఉన్నారని గమనించి వారికి చిల్లకల్లు శ్రేయాస్ వారి సహకారంతో ప్రతినెల 40 మందికి పౌష్టికాహారాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో చిల్లకల్లు శ్రేయాస్ ప్రతినిధులు, డాక్టర్ సీతారామమ్మ , డాక్టర్ సింధూర హాస్పిటల్ సిబ్బంది పాల్గొని 40 మంది పేషంట్స్ కు పౌష్టికాహార ప్యాకెట్స్ ను అందజేశారు.

# సాగర్ కాలువ నీటి విడుదల పరిశీలన



**నందిగామ,మార్చి 28 (వార్తాప్రభ) :** జోన్ 2 లో డి వి ఆర్ బ్రాంచ్ కెనాల్ 22 వ కిలో మిటర్ వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలను పరిశీలించిన నాగార్జున సాగర్ లాల్ బహదూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు,డి సి చైర్మన్లు రాటకొండ చంద్రశేఖర్,ఏలూరి గోపాల్ రావులు శుక్రవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో జగ్గయ్యపేట ఈ కిషోర్ జగ్గయ్యపేట,నందిగామ డి ఈ లు రాంబాబు ,సుబ్బారావు మరియు నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ వస్తున్న కొద్దిపాటి జలాలను రైతుసో దరులు సక్రమం గా వంతుల వారి ఉపయోగించుకోవాలని, ఇంతవరకు నీరు అందని రైతుల భూము లకు నీరు అందించడానికి అధికారులు. చర్యలు చేపట్టాలని , అనధికారికంగా సాగర్ కాలువలో వేసిన తూములు గుర్తించి, అక్రమ తూ ములు తొలగించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.డి వి ఆర్ బ్రాంచి కెనాల్ 22 వ కిలో మిటర్ దిగువ రైతుల కష్టాలు తీరడానికి వేదాద్రి - కంచల ఎత్తి పోతల పథకం మరమ్మత్తు లు చేపట్టడం ఒక్కటే ఏకైక మార్గమని, అందుకు జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్య , నందిగామ శాసన సభ్యులు ,ప్ర భుత్వ విప్ తంగిరాల సౌమ్య గారు చేస్తున్న కృషి ఫలించి త్వరలో ఆ స్కీమ్ మరమ్మత్తులకు నిధులు మంజూరు అవుతాయని అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188